

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 2 జూలై 2024 13పేజీలు


# ప్రాదేశికంలో ప్రత్యేక పాలన తప్పదా ?



## - ముగియనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యుల పదవికాలం
## - పంచాయితీల మాదిరిగా ప్రత్యేక అధికారుల పాలనా...??
## - రెండు...మూడు రోజుల్లో ఉత్తర్వులు జారీ




సూర్య కరీంనగర్ ప్రతినిధి

మండల పరిషత్ సభ్యులు,జిల్లా పరిషత్ సభ్యుల పదవి కాలం మరో మూడు రోజుల్లో ముగయనుంది.దీనితో మండల పరిషత్ అధ్యక్షులు,జిల్లా పరిషత్ అధ్యక్షుల పదవి కాలం పూర్తి అవడంతో ఇక్కడ కూడా ప్రభుత్వం ప్రత్యేక అధికారుల నియామకం జరిగేలా చర్యలు తీసుకుంటుంది.వాస్తవానికి ఇప్పటికే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉంది. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం గత ఫిబ్రవరిలో జరగాల్సిన పంచాయితీ ఎన్నికలను వాయిదా వేసి ప్రత్యేక అధికారులను నియమించింది. ఆ ఎన్నికలు ఇప్పటికీ జరగపోయేసరికి ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించే అవకాశం లేదు.మరోవైపు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల పదవి కాలం త్వరలో ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన అనివార్యం అవుతుంది.దీనికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

### కాళ్ళు మొక్కుతమన్న...
# కనికరించడం లేదు

- మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రవర్తన పై తల్లిదండ్రుల ఆగ్రహం
- విద్యార్థులకు టీ.సి.లు తీసుకొని వెళ్లిపోవాలని ప్రిన్సిపాల్ హుకుం
- న్యాయం చేయాలని కోరుతున్న విద్యార్థులు తల్లిదండ్రులు

సూర్య, రాయికల్

విద్య నేర్పించి,విద్యార్థులను క్రమశిక్షణతో ఉంచాల్సిన గురువే,విద్యార్థుల పాలిట శాపం గా మారుతున్నాడు. తమ పిల్లలను ఉన్నతంగా చదివించే స్తోమత లేకే, ప్రభుత్వం అందించే రాయితీతో పిల్లల చదువులు కొనసాగించాలని ఆశపడ్డ మాకు భంగపాటు తప్పడం లేదని,తమ పిల్లల చదువులను ఇదే పాఠశాలలో కొనసాగించాలని కాళ్లు మొక్కుతమన్న ప్రిన్సిపాల్ కనికరించడం లేదంటూ,పాఠశాల నుండి టీ.సీ లు తీసుకొని వెళ్ళిపోవాలంటూ బెదిరింపులకు పాల్పడుతూ,తమ పిల్లలను భయభ్రాంతులకు గురి చేయడంతో పాటు,తమను అవహేళన చేసి మాట్లాడు తున్నాడు ప్రిన్సిపాల్ అని,నాలుగేళ్ల నుండి ఇదే పాఠశాలలో చదివిన తమ పిల్లలకు, విద్యాబుద్ధులు చెప్పాల్సిన గురువే,కఠినంగా వ్యవహరిస్తూ,బలవంతంగా విద్యార్థులకు టీసీలు ఇచ్చి గెంటి వేస్తున్నాడని విద్యార్థుల తల్లిదండ్రులు (మిగతా 2లో)



# స్వంత ప్రయోజనాల కోసం పార్టీ మారిన జగిత్యాల ఎమ్మెల్యే

- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్

సూర్య జగిత్యాల

2 లో..




సూర్య దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు




సూర్య దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు



# కాళ్ళు మొక్కుతమన్న...కనికరించడం లేదు

(మొదటి పేజి తరువాయి)

ఆవేదన వ్యక్తం చేసిన సంఘటన రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామ మోడల్ స్కూల్ లో చోటుచేసుకుంది.విద్యార్థుల తల్లిదండ్రుల వివరాల ప్రకారం మండలంలోనీ చెర్ల కొండాపూర్ గ్రామానికి చెందిన దువ్వాక కార్తీక్ గత నాలుగు సంవత్సరాల నుండి ఇటిక్యాల మోడల్ స్కూల్లో విద్యను అభ్యసిస్తున్నాడు. ప్రస్తుతం కార్తీక్ పదవ తరగతి చదువుతున్నాడు.కార్తీక్ మొదటి నుండి అమాయకంగా వుంటూ చదువులో అంతంత మాత్రంగానే రాణిస్తున్నాడు.రోజు పాఠశాలకు వస్తూ,గురువులు చెప్పిన పాఠాలు వింటూ తనదైన శైలిలో విద్యను అభ్యసిస్తున్నాడు.కాగా కార్తీక్ చదువులో వెనుకబడి ఉంటున్నాడని,ఈ పాఠశాల నుండి టి.సి.తీసుకొని వెళ్లిపోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హుకుం జారీ చేసి తమ కొడుకును భయభ్రాంతులకు గురి చేయడంతో, ఇంటి వద్ద మనస్థాపం చెందుతూ ఏడుస్తున్నాడు అని,ఇదే పాఠశాలలో చదువుతానని లేకుంటే మొత్తానికే చదువు మానేస్తానని తమ కొడుకు ఆవేదన చెందుతున్నాడని కార్తీక్ తల్లి కన్నీటి పర్యంతమయింది.ఎలాగైనా ఇదే పాఠశాలలో తమ కొడుకును ఉంచి చదివించాలని తాము ప్రిన్సిపాల్ కాళ్ళ మీద పడి బ్రతిమలాడిన ప్రిన్సిపాల్ కనికరించడం లేదని కార్తీక్ తల్లి ఆవేదన వ్యక్తం చేసింది. అలాగే ఇటిక్యాల గ్రామానికి చెందిన ఎండి రిహానా గత మూడు సంవత్సరాల నుండి ఇదే పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నాడు.ప్రస్తుతం రిహన పదవ తరగతి చదువుతున్నాడు.రిహన పేద కుటుంబానికి చెందినవాడు కావడంతో గత సంవత్సరం తన సోదరునీ తో కలిసి,పనులకు వెలుతూ,అలాగే పాఠశాలకు వెళ్ళాడని,ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్నాడని గత సంవత్సరం పాఠశాలకు సక్రమంగా రాలేదని,ఈ సంవత్సరం పాఠశాల ప్రారంభమైన సమయంలో అనారోగ్యంతో తమ కొడుకు ఇంటి వద్ద ఉండడంతో,పాఠశాలకు రాలేకపోయాడని డాక్టర్ వద్ద నుండి సైతం సర్టిఫికెట్ తీసుకొని వస్తామని చెప్పినప్పటికీ కూడా,ప్రిన్సిపాల్ నిర్దాక్షిణ్యంగా తమ కొడుకును టి.సి తీసుకొని వెళ్ళిపోవాలని భయభ్రాంతులకు గురి చేశాడని,తమది పేద కుటుంబమని పదవ తరగతి పూర్తయ్యే వరకైనా ఇదే పాఠశాలలో చదివేలా చూడాలని ప్రిన్సిపాల్ కాళ్ళ మీద పడి బ్రతిమలాడిన కానీ, కనికరించలేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా చాలా మంది విద్యార్థులను టి.సి.తీసుకొని వెళ్లిపోవాలని ప్రిన్సిపాల్ విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. ఇట్టి విషయమై మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీధర్ ను వివరణ కోరగా ఓ విద్యార్థి కి చదువు రావడం లేదని,మరొక విద్యార్థి సక్రమంగా పాఠశాలకు రావడంలేదని అందుకే టి. సి. తీసుకొని వెళ్ళిపోవాలని తెలిపినట్లు ఆయన సమాధానం ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పథంలో నడిపేందుకు ఓపక్క సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే,పాఠశాలలను బతికించ చాల్సిన గురువు,ప్రభుత్వ కొలువుని అనుభ విస్తూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గేలా ప్రవర్తిస్తున్నాడని,తాను ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తూ విద్యార్థుల మరియు తల్లిదండ్రుల మనోభావాలు దెబ్బ తినే విధంగా ప్రవర్తిస్తున్నాడని సదరు ప్రిన్సిపాల్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని, మోడల్ స్కూల్ లో విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా,అలాగే బాధిత విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు. లేనిపక్షంలో విద్యార్థుల సంక్షేమం కోసం ,ప్రిన్సిపాల్ యొక్క ఆగడాలని అరికట్టే విధంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# స్వంత ప్రయోజనాల కోసం పార్టీ మారిన జగిత్యాల ఎమ్మెల్యే

**- కార్యకర్తలకు అండగా ఉంటాం - పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం**

**- బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్**

**సూర్య జగిత్యాల**



తన స్వంత ప్రయోజనాల కోసమే జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పార్టీ మారాడని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆరోపించారు. జగిత్యాల పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో సోమవారం పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాలలో ఈ హౌలే గాని ఎమ్మెల్యేను చేసింది ఎవరు అని వ్యాఖ్యలు చేశారు. జగిత్యాలను జిల్లా చేసింది మెడికల్ కాలేజీ తీసుకువచ్చింది కేసీఆర్, .అలాంటి జిల్లాను మెడికల్ కాలేజీని రద్దు చేస్తామన్న పార్టీలోకి సంజయ్ కుమార్ వెళ్ళాడు. బండగట్టుకుని బాయిల దూకి ఆత్మహత్య చేసుకున్నాడని ఎద్దేవ చేశారు. గాలికి గడ్డపారలు కొట్టుకుపోవని, గడ్డి పోచలే కొట్టుకుపోతాయన్నారు. పార్టీ మారిన సంజయ్ కుమార్ దమ్ముంటే రాజీనామా చేసి పోటికి రావాలని డిమాండ్ చేశారు. 420 హామీలు ఇచ్చి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాడు, హామీల నుండి ప్రజల దృష్టి మరల్చేందుకే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే పార్టీలో చేరిన ఆరుగురు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి మళ్లీ పోటీ చేయాలన్నారు. ఇక జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ క్రషర్ కాడ కూర్చుని కంకర ఏరుకుంటూ ఉండాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక్క టికెట్ కూడా సంజయ్ వర్గానికి జీవన్ రెడ్డి ఇవ్వనీయడు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎగిరేది గులాబీ జెండానే అని ఆశా భావం వ్యక్తం చేశారు. కార్యకర్తలు ఎప్పుడు పిలిచిన రావడానికి నేను సిద్ధం, త్వరలోనే కవితమ్మ కూడా వస్తుందని, గల్లి గల్లి తిరుగుతాం కార్యకర్తలకు అండగా నిలబడతాం అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందడం లేదు

**- రైతుబంధు అవగాహన సదస్సులో రైతుల ఆగ్రహం**

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని రాయికల్, ఉప్పుమడుగు సహకార సంఘం లలో రైతు బంధు పథకంపై ప్రత్యేక సమావేశ కార్యక్రమం సోమవారం జరిగింది.ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన రైతులు ప్రభుత్వం ద్వారా పొందే రైతు పెట్టుబడి సాయం ( రైతు బంధు) కొంత మంది రైతులు 5 ఎకరాల వరకు మరియు కొంత మంది రైతులు కనీసం 25 ఎకరాల వరకు పంట సాగు చేసే భూములకు ఇవ్వాలని వారి వారి అభిప్రాయాలు తెలుపుతూ ఏకగ్రీవంగా అందరూ తీర్మానించి ఆమోదం తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం సన్న, దొడ్డు రకాలకు బోనస్ అందివ్వాలని,బిందు సేద్య పరికరాలు,నూతన యంత్ర పరికరాలను సబ్సిడీ ద్వారా అందించాలని అధికారులకు తెలియజేశారు.అలాగే గతంలో మాదిరి అన్ని రకాల పంట విత్తనాలను సబ్సిడీ ద్వారా అందజేయాలని రైతులు పేర్కొన్నారు. పంట రుణంపై 6%రిబెట్ అందజేయాలని రైతులు అధికారులను కోరారు.పంటల వారీగా ఎమ్మెస్ పి కి అదనంగా బోనస్ ఇవ్వాలని, గతంలో మాదిరి 24గంటల త్రీఫేస్ నాణ్యమైన విద్యుత్ అందివ్వాలని,ప్రకృతి వైపరీత్యాల నష్టపరిహారం, పంటల,రైతు భీమా సైతం రైతులకు అందజేసే ఆదుకోవాలని రైతులు కోరారు.ఈ సందర్భంగా కొన్ని గ్రామాల రైతులు వ్యవసాయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులకు సరిపడా ఎరువులు సమయానికి అందించడం లేదని, ప్రైవేటు దుకాణాలకు ఇచ్చినన్ని ఎరువులు, సొసైటీలకు అందివ్వడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎరువుల కొరత ఉండటంతో ఇదే అదనుగా భావించి ప్రైవేట్ దుకాణాల యజమానులు రైతుల నుండి అడ్డగోలుగా వసూలు చేస్తున్నారని, మండలంలో అధికారుల పర్యవేక్షణ కరువైందని అధికారుల తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారిని బి వాణి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుబాటులో అధికారులు ఎప్పుడూ ముందుంటారని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఇన్స్పెక్టర్ యం.స్వప్న, సంఘ అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి, దీటి రాజారెడ్డి,వైస్ చైర్మన్ బేతి మోహన్ రెడ్డి, డైరెక్టర్స్ కుర్మ రాము, కైరం రమణ,కొల్ల నారాయణ,పాలడుగు నరహింహ రెడ్డి,గుండ నరేష్, భేతి లక్ష్మి, మండల వసంత,బోడ భూమ రాజం,సీఈఓ ఎలిగిటి రవికుమార్,ఇంచార్జీ సీఈఓ జగదీష్,,ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు వాసరి రవి,మోహన్,రైతు సంఘ నాయకులు మేక్కొండ రాంరెడ్డి,రాజన్న యాదవ్, సంఘ సిబ్బంది,సభ్య రైతులు తదితులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

**సూర్య, సెంటినరీ కాలనీ**



జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్జీ-3 డివిజన్ లోని సెంటినరీ కాలనీ డిస్పెన్సరీ నందు మెడికల్ సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కళ్యాణ చక్రవర్తి ని సోమవారం జీఎం కార్యాలయం లో ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఇతర అధికారుల సమక్షంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం గుంజపడుగు రఘుపతి, ప్రాజెక్టు అధికారులు నలజాల రాధాకృష్ణ, కుర్మా రాజేందర్, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర బాబు, ఫారెస్ట్ ఆఫీసర్ బానోత్ కర్ణ నాయక్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, బి.వి.సత్య నారాయణ, ఈ.నాగేశ్వర రావు తో పాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

## చొప్పదండిలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరి : 4.43 లక్షల బంగారు ఆభరణాలు, నగదు అపహరణ

**సూర్య, చొప్పదండి**

తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగలు పడి 4.43 లక్షలు విలువ గల బంగారు ఆభరణాలు, నగదు, ల్యాప్ టాప్ ఎత్తుకెళ్ళిన ఘటన చొప్పదండి పట్టణంలో జరిగింది.ఎస్ ఐ ఉపేంద్ర చారి తెలిపిన వివరాలు ప్రకారం చొప్పదండి పట్టణంలోని యూనియన్ బ్యాంక్ వెనకాల నివాసం ఉండే గుర్రం చంద్రకళ భర్త 16 ఏళ్ల క్రితమే మరణించగా ఇద్దరు కొడుకులు అమెరికాలో స్థిర పడ్డారు. ఇక్కడ చంద్రకళ ఒక్కతే నివసిస్తుండగా జూన్ 26 న బంధువులతో కలిసి తిరుపతి కి తీర్థ యాత్రలకు వెళ్లారు.అయితే అదే నెల 30న తిరుపతి నుండి బయలు దేరే ముందు బెల్లంపల్లి లో నివాసం ఉండే వారి అక్క కూతురును చొప్పదండికి రమ్మని చెప్పగా ఆమె ఇంటికి వచ్చి చూసే సరికి ఇంటి మెయిన్ డోర్ తాళం పగులగొట్టి ఉంది. వెంటనే ఆమె చంద్రకళకు ఫోన్లో సమాచారం ఇచ్చింది. అయితే జులై 1 న ఇంటికి చేరుకున్న చంద్రకళ ఇంట్లో ఉన్న 4 బీరువాలు పగులగొట్టి ఉండడం చూసింది. ఇంటి యజమాని వెంటనే పోలీస్ లకు సమాచారం ఇవ్వగా రంగంలోకి దిగిన పోలీస్ లు క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ లతో విచారణ ప్రారంభించారు. అయితే ఇంట్లో ఉన్న బీరువాలలో 3లక్షల 8వెల విలువ గల బంగారు ఆభరణాలు, లక్ష నగదు,2 ఐపాడ్ లు, ఒక ల్యాప్ టాప్ దొంగలు ఎత్తు కెళ్ళినట్లు పోలీస్ లు తెలిపారు.మొత్తం 4లక్షల 43 వెల విలువ గల సొత్తు అపహరించినట్లు తెలిపారు. ఇంటి యజమాని చంద్రకళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ వివరించారు.

## అక్షర పాఠశాల అధ్వర్యంలో వైద్యుల దినోత్సవ వేడుకలు

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొల్వాయి లోని అక్షర పాఠశాల ఆద్వర్యంలో వైద్యుల దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. వైద్యుల దినోత్సవం సందర్భంగా మండల ప్రాథమిక వైద్యుల సంఘం అద్యక్షులు కంది చంద్రశేఖర్ రావు, కార్యదర్శి బొల్లె శేఖర్, ఇతర వైద్యులను సన్మానించారు. ఈ సందర్భం గా కరస్పాండెంట్ మారుతి మాట్లాడుతూ వైద్యో నరహరి అని కంటికి కనిపించే దేవుళ్ళు వైద్యులు అని కొనియాడారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే

**సూర్య, చొప్పదండి**

లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి అధ్యక్షులు మహేశుని మల్లేశం ఆధ్వర్యంలో నేషనల్ డాక్టర్స్ డే పురస్కరించుకొని చొప్పదండి ధర్మరాజ్ పవార్ హాస్పిటల్ లో డాక్టర్ విక్రమ్, డాక్టర్ గౌతమ్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైద్య వృత్తి గురించి ఉత్తమంగా కొనియాడారు.అనంతరం పోస్టల్ వర్కర్స్ డే సందర్భంగా పోస్ట్ మ్యాన్ లను స్థానిక పోస్ట్ ఆఫీస్ లో సన్మానం చేసారు.అలాగే జిల్లా 320జి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి నిర్వహించారు .ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి అధ్యక్షులు మహేశుని మల్లేశం,కార్యదర్శి రాజేష్ పవార్, ప్రోగ్రాం చైర్మన్స్ సిరిపురం రాజు, కొల్లూరి జితేందర్, తాటికొండ శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్స్ కొల్లూరి ఆనందం,వల్లాల కృష్ణ హరి, సభ్యులు పెద్ది లక్ష్మి కాంతం,నలుమాచు సుధాకర్,వల్లాల జగన్, తాటి పెల్లి అంజయ్య, తాటి పెల్లి శివ కుమార్,దూస రాము పాల్గొన్నారు.





సూర్య
దినపత్రిక
www.suryaa.com

జగిత్యాల

మంగళవారం 2 జూలై 2024 4


# వైద్యుల పరిరక్షణ బాధ్యత ప్రజలదే.

## - మాతా శిశు కేంద్ర సూపరింటెండెంట్ రాములు

**సూర్య జగిత్యాల**

వైద్యుల పరిరక్షణ బాధ్యత ప్రజలదేనని, ప్రాణాలు పణంగా పెట్టి రోగులకు సేవలంధిస్తున్నామని జగిత్యాల మాతా శిశు కేంద్ర జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ రాములు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం లోని మాతా శిశు కేంద్ర సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ ఆస్పత్రిలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ, ఆర్.ఎం.పి పి.ఎం.పి.శాఖ ల ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా విశిష్ట సేవలు అందిస్తున్న డాక్టర్లు రాములు, శ్రీధర్, నవీన్, సునీల్, ఆజం, శాంత, కవిత, అరుణ, లను,పి.ఎం.పి.అధ్యక్షుడు రాజా గోపాల్ చారిలను సీనియర్ సిటిజెన్ల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,రాజ్ గోపాల్



చారీలు పట్టు శాలువాలు, మెమోంటో లు అందించి ఘనంగా సన్మానించారు. డాక్టర్ రాములు మాట్లాడుతూ డాక్టర్లపై అపోహలు వద్దని,ప్రజల ఆరోగ్యమే తమ ప్రధాన లక్ష్య మన్నారు.సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్లు ప్రత్యక్ష దేవుళ్ళని,తెలంగాణను ఆరోగ్య తెలంగాణ మార్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టడం హర్షణీయమన్నారు .మాతా శిశు కేంద్రం,ప్రభుత్వ ప్రాంతీయ వైద్య శాలల్లో డాక్టర్లు అందిస్తున్నసేవలను కొనియాడారు.జగిత్యాల జిల్లా మెడికల్. హబ్ గా మారడంతో జిల్లా ప్రజలకి ప్రభుత్వం తరపున ఆరోగ్యశ్రీ కింద ఉచిత డయాలసిస్ సేవలు , 60 రకాల ఆరోగ్య పరీక్షలు ఉచితంగా అందజేసు _న్నారని డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రాములు , ఆర్.ఎం.ఓ.లు శ్రీధర్,నవీన్,సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ఆర్.ఎం.పి. అధ్యక్షుడు జి.రాజ్ గోపాల్చారి, డాక్టర్లు, మెడికల్ కాలేజీ విద్యార్థులు,వైద్య సిబ్బంది, సీనియర్ సిటీజేన్స్. అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలనలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

### - జగిత్యాల రూరల్ సిఐ కృష్ణా రెడ్డి

**సూర్య జగిత్యాల**



గంజాయినిర్మూలనలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని జగిత్యాల రూరల్ సిఐ కృష్ణా రెడ్డి అన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో యువత గంజాయికి బానిసలుగా మారితే నేరాల శాతం పెరిగే ప్రమాదం ఉంటుందన్నారు. గ్రామాల్లో గంజాయి అమ్మినా, సరఫరా చేసినా, సేవించినా వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి నిలువ, సరఫరా, విక్రయానికి సంబందించిన వివరాలు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా ఉంచబడతాయన్నారు. సమాజ శ్రేయస్సుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## మున్సిపల్ 2019 చట్టం రద్దు పరచాలి

### – సీఎం కు జగిత్యాల కౌన్సిలర్ వినతి

**సూర్య జగిత్యాల**



మున్సిపల్ 2019 చట్టం రద్దు పరచాలని జగిత్యాల పట్టణంలోని 35 వ వార్డు కౌన్సిలర్ అనుమల్ల జయశ్రీ సోమవారం సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం పంపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 2019 లో మున్సిపల్ పాత చట్టం స్థానంలో సవరణలు చేసి కొత్త చట్టాన్నీ ప్రవేశపెట్టడం జరిగిందని, ఈ చట్టంలోని లొసుగులను ఆసరా చేసుకొని కొత్తగా అనినీతికి అవకాశం ఇచ్చినట్లుగా ఉందన్నారు. మున్సిపాలిటీలలో కౌన్సిల్ కు ఉన్న అదికారాలను తక్కువ చేసి కౌన్సిల్ తీర్మాణంతో కాకుండా కలెక్టర్ల ద్వారా అప్రూవల్ తీసుకొని పనులు చేసుకునే అవకాశం ఇవ్వడం వల్ల కొన్ని సందర్భాలలో కౌన్సిల్ అనుమతి లేకుండా కలెక్టర్ అప్రూవల్ లేకుండా ఔట్ సోర్సింగ్ నియమాకాలు, అభివృద్ధి పనులు కూడ చేయడం జరిగిందని తెలిపారు. గతంలో పాత చట్టంలో అబివృద్ధి పనులకు సంబందించి ప్రపోజల్ తీర్మాణం, టెండర్ అయిన తర్వాత వివరాలు ఎజెండాలో పొందుపర్చి తీర్మాణం తీసుకుని పనులు చేసే వారు కాని ఈ కొత్త చట్టం ప్రకారం కేవలం అభివృద్ధి పనుల కొరకు తీర్మాణం తీసుకుంటూ పూర్తి వివరాలు టెండర్ కు సంబందించి తెలియచేయక పోవడం వల్ల ఇక్కడ కొన్ని తప్పులు జరుగుతున్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కొత్త చట్ట%శీ% లో ఎస్సి, ఎస్టీ లకు, మహిళలకు సంబందించి ప్రత్యేక బడ్జెట్ తీసివేయడం వల్ల ఆ కాలనీలు అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. మున్సిపాలిటిలోని టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, ఇంజనీరింగ్, సానిటేషన్ విభాగాలలో అవినీతి విచ్చలవిడిగా అవడం వల్ల ఏసిబి దాడులు, విజిలెన్స్ దాడులు అయిన సందర్భాలలో చాల మంది అధికారులు అరెస్టు అవడం, సస్పెండ్ అవడం జరుగుతుందని వివరించారు.

## డబుల్ బెడ్ రూం ఇండ్లలో విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఉప ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే వినతి

**సూర్య జగిత్యాల**



డా.బి అర్ అంబేద్కర్ సచివాల యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సోమవారం కలిసి జగిత్యాల పట్టణ నూకపల్లి లో డబల్ బెడ్ రూం ఇండ్ల విద్యుత్ శక్తి పనుల కోసం నిదులు మంజూరు కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణములో బీద బడుగు బలహీన, మైనారిటీ, ఎస్సి, ఎస్టీ బిసి,ఓసి వర్గాల పేద ప్రజల కొరకు గానూ నూకపల్లి గ్రామ పరిధిలో 4520 ఇండ్లతో ఒక అర్బన్ హౌసింగ్ కాలనీ నిర్మాణము చేపట్టడము జరిగినదన్నారు. ఇందులో, ఇంత వరకు 3720 గృహములు పూర్తి చేయబడి లబ్ధి ధారులకు కేటాయించడము జరిగినది. ఇంకనూ 800 ఇండ్ల వరకు గృహములు నిర్మాణము పూర్తి దశలో వున్నవని తెలిపారు.ఇంత పెద్ద కాలనీలో ప్రజలకు లబ్దిదారులకు సౌకర్యం కల్పించుట ప్రస్తుతము అత్యధిక ప్రాదాన్యత గల అంశము అని నిధుల మంజూరీ అవసరము అని,ప్రజలు నివాసము వుండుటకు అవసరమగు విధ్యుత్ శక్తి లైన్ లు, విధ్యుత్ పానెల్ బోర్డు ల కోసం జగిత్యాల కాలనీ నూకపల్లిలో లబ్దిదారులకు పూర్తి విద్యుత్ సౌకర్యములు కల్పించుటకు గానూ నిధులు మంజూరీ చేయగలరని వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా ఉప ముఖ్యమంత్రి నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

## నూతన పోలీస్ చట్టాలు, సైబర్ నేరాల పై ప్రజలకు అవగాహన కల్పించాలి

### – జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



పోలీస్ చట్టాలు, సైబర్ నేరాలు సామాజిక అంశాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించే విధంగా పోలీస్ కళాబృందం మరింత చురుకుగా పనిచేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ఈరోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కళాబృందం సభ్యులు జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో టెక్నాలజీ పెరుగుదలతో పాటు సైబర్ నేరాల సంఖ్య కూడా పెరుగుతుందని సైబర్ నేరాలు, నివారణ గురించి ప్రజలకు అవగాహన పరచాలని అదేవిధంగా పోలీస్ చట్టాలు, సిసి కెమెరాలు యొక్క ప్రాముఖ్యత, మూఢనమ్మకాలు నివారణ, డయల్ 100యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు వివరించే విధంగా పనిచేయాలని ఎస్పి కళా బృందం సభ్యులకు సూచించారు.



## పురాతన ఆలయాన్ని సందర్శించిన హైకోర్టు న్యాయ వాది

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల పట్టణంలోని అతి పురాతన ఆలయాన్ని సోమవారం శ్రీ వల్లభ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ హైకోర్టు న్యాయవాది చెరుకుపల్లి రాజేష్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో గత రెండు సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నటువంటి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. తమ ట్రస్ట్ ద్వారా తాము కూడా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం స్వామివారి నీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఆలయ నిర్వాహకులు ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, అన్న ప్రసాద ట్రస్టు అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సూర్యోదయ స్కూల్ బుక్స్ సీజ్...

### - పాఠశాల ముందు ఎబివిపి ఆందోళన..

**సూర్య మెట్పల్లి**



పట్టణంలోని సూర్యోదయ హైస్కూల్ లో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు అమ్ముతున్నారని ఆరోపిస్తూ. సోమవారం పాఠశాల ముందు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. దీంతో పాఠశాలలోని పాఠ్యపుస్తకాలను ఎంఈఓ కార్యాలయ సిబ్బంది సీజ్ చేసి కార్యాలయానికి తరలించారు. ప్రయివేట్ పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు అమ్ముతున్నారని ఆ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్, సంయుక్త కార్యదర్శి మంగళపల్లి మారుతి, కార్యకర్తలు శశి లోకేష్, రంజిత్, వినయ్, నితీష్, రాకేష్, హరీష్, ప్రణీత్, నందు పాల్గొన్నారు

## నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రం అందజేత

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం భవన నిర్మాణం ఏర్పాటు చేయాలని భవనానికి ప్రొసిడింగ్ అందజేయాలని కోరుతూ, మండల నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు, ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లురి లక్ష్మణ్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యవర్గ సభ్యులు ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్ రెడ్డి మండల నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మందపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సిలువేరు రవి, ఉపాధ్యక్షుడు రాచర్ల మల్లేశం, కోశాధికారి కాసన బాధ సత్తయ్య, అందుర్తి స్వామి, నరసయ్య, రాచర్ల రవి, మందపల్లి ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభిప్రాయాల సేకరణ

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణం,ఏకిన్పూర్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు బంధు (భరోసా) పథకంపై రైతుల అబి ,ప్రాయాలు సేకరణ కొరకు,ప్రత్యేక జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావే శానికి ప్రాథమిక సహకార సంఘాల డిసిఓ. ఎం సత్యనారాయణ, హాజరై రైతు భరోసా పథకం ఎంత భూమి ఉన్నవారికి ఇవ్వాలి,ఎకరానికి ఎంతివ్వాలి,అని రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకు న్నారు.ఎక్కువ మంది రైతులు 10 ఎకరాల లోపు వారికి ఇవ్వాలని, గుట్టలు వెంచర్లు,సాగు చేయని భూమికి ఇవ్వొద్దని డిసిఓ కి రైతులు తెలిపా రు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ ఎ. మల్లారెడ్డి, కోరుట్ల పాక్స్ ఇం చార్జ్ చైర్మన్ పాతర్ల సత్యనారాయణ, ఏకిన్పూర్ పాక్స్ చైర్మన్ సింగిరెడ్డి నర్సారెడ్డి,డైరెక్టర్లు పి. నర్సారెడ్డి,ఎస్. శ్రీనివాస్, ఎం. రాజం, వి. సాగర్, బ్యాంక్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com

పెద్దపల్లి

మంగళవారం 2 జూలై 2024 5


# బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా ఆందోళనలు

## -సింగరేణిని కాపాడుకునే బాధ్యత కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దే -ఏఐటియుసి నేత వాసిరెడ్డి సీతారామయ్య

**సూర్య-గోదావరిఖని**

తెలంగాణ లో ఉన్న బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జూలై 5 నుంచి 12 వరకు ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని భాస్కర్ రావు భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ 2015 లో కేంద్ర ప్రభుత్వం ఎంఎండిఆర్ చట్టాన్ని మార్చి దేశంలో ఉన్న నూతన బొగ్గు గనులను ప్రభుత్వ రంగ సంస్థలైన కోల్ ఇండియా, సింగరేణి కాలరీస్ కు ఇవ్వకుండా ప్రైవేటు వారికి వేలం ద్వారా ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుందని చెప్పారు. పార్లమెంటు లో ఎంఎండిఆర్ బిల్లు పై గత బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు మద్దతు తెలపడం ద్వారానే ఈ దుస్థితి ఏర్పడిందని ఆగ్రహం



చెందారు. తెలంగాణ లో ఉన్న నూతన బొగ్గు గనులను నామినేషన్ కింద సింగరేణి సంస్థకు ఇవ్వాలని, తెలంగాణ బిడ్డగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సింగరేణికే బొగ్గు బ్లాకులు దక్కేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ లో ఉన్న నూతన బొగ్గు గనులను వేలం వేయకుండా సింగరేణి కి అప్పజెప్పే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జూలై 5 జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద భారీ ధర్నా కార్యక్రమాలు, జూలై 8 నుంచి 12 వరకు సింగరేణి వ్యాప్తంగా అన్ని జనరల్ మేనేజర్ ఆఫీసు ల ముందు రిలే నిరాహారదీక్షలు చేపట్టడం జరుగుతుందని, తెలంగాణ లో ఉన్న నూతన బొగ్గు బ్లాకులు సింగరేణి కి దక్కాలంటే ఆందోళన కార్యక్రమాల్లో సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సీతారామయ్య కోరారు. ఈ మీడియా సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్.ప్రకాశ్, ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి.రావు, ఎం.ఎల్లా, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు కందుకూరి రాజారత్నం, జూపాక రాంచందర్, బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోషం తో పాటు నాయకులు గండి ప్రసాద్, ఆకునూరి శంకరయ్య, బండి మల్లేశ్, ఎం.సంపత్, రెడ్డి వెంకట స్వామి, ఉప్పులేటి తిరుపతి, కలవేణ రాజేష్, బండారి శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, బుర్ర భాస్కర్, పడాల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న విగ్రహానికి భూమి పూజ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని మొట్లపల్లి చౌరస్తా వద్ద సోమవారం సర్వాయి పాపన్న విగ్రహం కోసం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా నాయకులు సర్వాయి పాపన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సర్వాయి పాపన్న విగ్రహ నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో తన సొంత ఖర్చులతో నిర్మాణం చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తులా మనోహరావు, గౌడ సంఘం నాయకులు గోపగోని శ్రీకాంత్ గౌడ్, మూల తిరుపతి గౌడ్, గాజర్ల రాజ్ కుమార్ గౌడ్, బుర్ర చిరంజీవి గౌడ్, ఒల్లాల రవీందర్ గౌడ్, నారాయణ గౌడ్ పాల్గొన్నారు.

# నేతకాని కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి.

**సూర్య-పెద్దపల్లి టౌన్౦**



రాష్ట్రంలో నేతకాని కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని నేతకాని మహార్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కామెర ప్రకాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల సమయంలో నేతకాని సమాజానికి సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చారని గుర్తు చేశారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ. 1000 కోట్లు నిధులు కేటాయించాలని వినతిలో కోరారు. హైదరాబాద్ వేదికగా నేతకాని కుల భవనం నిర్మించాలని, నామినేటెడ్ పదవుల పంపకంలో నేతకాని వారికి ప్రత్యేక స్థానం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మానుగు కొమురయ్య, గోల్లె లక్ష్మణ్, పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## - ఎంపీడీవో శ్రీనివాస్

**సూర్య-పెద్దపల్లి రూరల్౦**



వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీఓ శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లా డుతూ ట్రాక్టర్ల ద్వారా తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని అన్నారు. హరితహారం లో భాగంగా మొక్కలు నాటేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామాల్లో వర్షపు నీరు నిలువ ఉన్నచోట ఆయిల్ బాల్స్ తయారు చేసి వేయాలన్నారు. అలాగే దోమల నివారణ కోసం ఫాగింగ్ స్ప్రే చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీ ఓ సుదర్శన్, ఏపీవో రమేష్ బాబు, జేఈ రాజయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ,ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలి

## - పెద్దపెల్లి ఎమ్మెల్యే కు వినతి

**సూర్య-పెద్దపల్లి టౌన్**



తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ , ఫీజురీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలనీ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామనరావు కు (శాతవాహన యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్) సుప్మా ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 7 వేల పైచిలుకు కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు 3 ఏళ్లుగా విడుదల కాకపోవడం వల్ల కాలేజీ లు నడపడానికి ఇబ్బందికరంగా మారిందని , సకాలంలో స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేస్తే బోధనకు ఇబ్బందులు ఉండవని వారు అన్నారు. గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ శ్రీ వాణి డిగ్రీ కాలేజ్ అధినేత శశాంక్ సాధనా డిగ్రీ కాలేజ్ అధినేత రవీందర్ వాసవి డిగ్రీ కాలేజ్ అధినేత కుమార్ లు ఉన్నారు.

# ఉచిత శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలి

## - ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ యొక్క రెమెడియేషన్ ప్లాన్ క్రింద జూలపల్లి, ముల్కలపల్లి, పన్నూరు, నాగేపల్లి, రత్నాపూర్ గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకుల కోసం కంప్యూటర్ డిటిపి మరియు పీజీడీసీఏ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సులలో శిక్షణ పొందుటకు పదో తరగతి పాసై ఉండాలని వారు అన్నారు. కావున ఈ కోర్సులలో శిక్షణ పొందాలనుకున్న అర్హతగల నిరుద్యోగ యువతీ, యువకులు ఈ నెల 15 వ తేదీలోగా నిర్ణీత నమూనాలో దరఖాస్తు ఫారాన్ని వారి ఆధార్ కార్డ్, పదవ తరగతి పాస్ సర్టిఫికెట్ కాపీలను జతచేసి రామగుండం-3 ఏరియా జి.యం. కార్యాలయం పర్సనల్ విభాగం నందు అందజేయాలని అన్నారు. మిగతా వివరాల కోసం 9949156171, 9989888001 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని వారు అన్నారు. ఈ శిక్షణను సెంటినరీ కాలనీలోని సేవా భవనం నందు ఇవ్వబడునని, ఈ సదావకాశాన్ని సంబంధిత గ్రామాల నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# రైతు బంధు పథకం పై అభిప్రాయ సేకరణ

## - ఐదు, పది ఎకరాల వరకే రైతు బంధు ఇవ్వాలి

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేంద్రంలో కరీంనగర్ జిల్లా వ్యవసాయ అధికారి సముద్రాల రామానుజాచార్యులు రైతు బంధు పథకం పై రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న రైతులు ఒక కుటుంబానికి ఐదు నుండి పది ఎకరాలలోపు భూమి ఉన్న రైతులకు రైతుబంధు ఇవ్వాలని కొందరు రైతులు అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. అదే విధంగా బీడు భూములకు రైతుబంధు ఇవ్వకూడదని కొందరు రైతులు సూచించారు. కౌలు రైతులకు మేలు జరగాలంటే రైతుబంధుకు బదులు రైతుబంధు డబ్బులను మద్దతు ధరతో రెట్టింపు చేసి ఇవ్వాలని అలా చేసినచో వ్యవసాయం చేసే రైతులకు కౌలు రైతులకు మేలు జరుగుతుందని సూచించారు. కరీంనగర్ జిల్లా వ్యవసాయ అధికారి సముద్రాల రామానుజాచార్యులు మాట్లాడుతూ రైతుల అభిప్రాయాలను క్రూడీకరించి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సీనియర్ ఇన్స్పెక్టర్ మునిఫర్ హైమద్, ముత్తారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అల్లాడి యాదగిరి రావు, ఉపాధ్యక్షులు ఎలువక కొమురయ్య, మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ముత్తారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధికారి దాసరి ప్రసాద్, డైరెక్టర్లు గుజ్జ గోపాల్ రావు, కొంకటి మల్లయ్య, అల్గం నిర్మల పాపయ్య, మద్దెల లక్ష్మీ రాజయ్య, నాయిని పార్వతి, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం ఇప్పలపల్లి గ్రామ సమీపంలోని క్రిసెంట్ పాఠశాలలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న తూండ్ల రమేష్ ఇటీవల గుండె నొప్పితో మృతి చెందాడు. కాగా అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, డ్రైవర్లు కలిసి తలో కొంత పోగు చేసి రూ 8400 లను రమేష్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రమేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# ప్రజా సమస్యలను తీర్చేందుకు ముందుండాలి

## - ఎమ్మెల్యే విజయరమణ రావు

**సూర్య - సుల్తానాబాద్**



ప్రజా సమస్యలను తీర్చడంలో ప్రజాప్రతినిధులు ముందుండాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయనగరంలో అన్నారు. సోమవారం ఎంపిపి బాలాజీ రావు అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ తమ పదవీకాలం ముగిసిందని ఎంపీటీసీలు స్తబ్దతలో ఉండవద్దని, ప్రజా సమస్యలు తీర్చడంలో ప్రతి అధికారితో సమన్వయంతో పనిచేయాలని అన్నారు. నియోజకవర్గంలో పేరుకుపోయిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయంపై ఇటీవల పెద్దపెల్లి నియోజకవర్గ సమావేశం నిర్వహించి వాటికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అనంతరం మండల పరిషత్ సభ్యుల పదవీకాలం ఈనెల 4 తో ముగిస్తున్నందున పాలకవర్గ ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఎంపీపీ బాలాజీ రావు ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు జ్ఞాపిక బహుకరించి ఘనంగా సత్కరించారు. అలాగే పాలకవర్గ సభ్యులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను బహుకరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ బాలాజీ రావు, జెడ్పిటిసి మినుపాల స్వరూపారాణి ప్రకాష్ రావు, ఎంపీడీవో దివ్యదర్శన్, తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి , వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

# నేడు చివరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**సూర్య జూలపల్లి.**

నేడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఆధ్వర్యంలో చివరి సభ్య సమావేశం జరగనుంది. జిల్లా పరిషత్,మండల పరిషత్, ప్రాదేశిక ఎన్నికలు ఆలస్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎంపీపీ, ఎంపీటీసీల పదవీకాలం రేపటితో ముగిసిపోవడంతో ఎన్నికలు జరిగే అవకాశాలు లేవు. ప్రత్యేకాధికారుల పాలన తప్పనిసరి అవుతుందని రాజకీయ విశ్లేషకులు మేధావులు చర్చించుకుంటున్నారు. సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యుల పదవీకాలం ఫిబ్రవరి 2తో ముగియడంతో దాన్ని పొడిగించకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులకు బాధ్యతలు అప్పగించింది. జులై 4న జిల్లా,జూలై 3న మండల పరిషత్ సభ్యులు,ఎంపీపీ పదవీకాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో వారిని కొనసాగిస్తారా..? లేక ప్రత్యేక అధికారులకు బాధ్యతలు అప్పగిస్తారా..? అనే విషయంపై క్షేత్రస్థాయిలో అన్ని పార్టీల నేతల్లో చర్చవిస్తృతంగా జరుగుతుండగా.. ప్రాదేశికంలోనూ.. ప్రత్యేకాధికారుల పాలన తప్పదనే సంకేతాలు కనిపిస్తున్నాయి.



**పదేళ్లపాటు రిజర్వేషన్లు..**

బీసీ జనగణన చేపట్టి ఆ తర్వాత గ్రామ పంచాయతీ, ప్రాదేశిక రిజర్వేషన్లు ఖరారు చేశాక ఎన్నికలకు వెళ్లాలని ఒక వైపు ప్రభుత్వం ఆలోచనచేస్తోంది. గత ఎన్నికలు జరిగినప్పుడు ప్రకటించిన రిజర్వేషన్లు పదేళ్ల పాటు కొనసాగాలని అప్పటి ప్రభుత్వం చట్టంరూపొందించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంలో ఏ మేరకు నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాలి. గ్రామ పంచాయతీ, పదవీ కాలం ఇప్పటికే ముగిసిపోగా.. మండల పరిషత్ పాలకవర్గాల పదవీ కాలం రేపటితో ముగియనుంది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలు వరుసగా రానున్నాయి. వీటిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం పథకాల అమలుపై ఆచితూచి అడుగులు వేస్తోంది.

**స్థానికంగా పాగావేయాలని..**

**ఎమ్మెల్యే విజయ రమణారావు దృష్టి**

శాసనసభ, లోక్ సభ ఎన్నికల్లో రెండింటిని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని అధికారం దక్కించుకున్న విషయం విధితమే. కాగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టు సాధించాలని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇటీవల జరిగిన శాసన సభ,లోక్ సభ ఎన్నికల క్రమంలో జడ్పీటీసీ సభ్యులు బొద్దుల లక్ష్మణ్, ఎంపీటీసీ సభ్యులు దండే వెంకటేశ్వర్లు, తాజా మాజీ సర్పంచులు, కొందరు భారాస వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరికి వచ్చేసరికి భారాస పార్టీ కనుమరుగు కావాలని కాంగ్రెస్ పార్టీ లక్ష్యం పెట్టుకుందని మండలంలో చర్చలు జరుగుతున్నాయి. పదవులను కొనసాగిస్తారనే ఆశ కొందరిలో ఉన్నప్పటికీ.. కాంగ్రెస్ నేతలు, ప్రజా ప్రతినిధులు మాత్రం ప్రత్యేకాధికారులకు బాధ్యతలు అప్పగించాలని కోరుకుంటున్నట్లు సమాచారం. పరిస్థితులు తమకు అనుగుణంగా మలుచుకొని స్థానిక సంస్థల్లో పాగా వేయాలని అధికార పార్టీ నేతలు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలపై ఏ నిర్ణయం తీసుకుంటుందో నవంబర్, డిసెంబర్ వరకు వేచిచూసే ధోరణి కనిపిస్తోంది.

# సివిల్స్ లాంగ్ టర్మ్ శిక్షణకు జులై 3 లోగా దరఖాస్తులు సమర్పించాలి...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

సివిల్స్ సర్వీసెస్ లాంగ్ టర్మ్-2025 (ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్) పరీక్షా కొరకు ఉచిత శిక్షణకు జూలై 3 లోగా దరఖాస్తు సమర్పించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

డిగ్రీ పాసైన బీసీ, ఎస్సీ, ఎస్టీ , ఈబీసీ పెద్దపల్లి జిల్లా అభ్యర్థులు సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణ కోసం జులై 3 లోపు వెబ్ సైట్ www.tgbcstudycircle.cgg.gov.in నందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఈ కోచింగ్ తరగతులు 2024 జూలై 18 నుండి 2025 ఏప్రిల్ 18 వరకు కొనసాగుతాయని, మొత్తం 150 మంది అభ్యర్థులకు కోచింగ్ ఇవ్వనుండగా, అందులో 100 మందికి గాను జులై 7న నిర్వహించే ఆన్ లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేస్తారని, మరో 50 మంది అభ్యర్థులను ఇంతకు ముందు యూపిఎస్సీ ద్వారా నిర్వహించిన సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారిని నేరుగా తీసుకొనబడతారని, వారు సంబంధిత పత్రాలతో జూలై 3 లోగా టి.జీ.బీ.సీ. స్టడీ సర్కిల్, లక్ష్మీనగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్ 500059 నందు దరఖాస్తును సమర్పించాలని సూచించారు. ప్రవేశం పొందిన అభ్యర్థులకు లాడ్జింగ్ భోజన, రవాణా ప్రయోజనం కోసం నెలకు ఐదు వేలు, బుక్ ఫండ్ నిమిత్తం ఐదు వేల రూపాయలను ఒక్కసారి ఇవ్వబడతాయని, గ్రంథాలయ సదుపాయం కూడా కల్పించినట్లు తెలిపారు. ఈ ఉచిత శిక్షణ హైదరాబాదులో ఉంటుందని, అభ్యర్థులు సంబంధిత ధృవపత్రాలతో ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాల కొరకు 0878-2268686 టెలీ ఫోన్ నెంబర్ కు కార్యాలయ వేళల్లో ఫోన్ చేయాలని రంగారెడ్డి పేర్కొన్నారు.

# చిన్నపిల్లలతో వెట్టి చాకిరి చేపిస్తే కఠిన చర్యలు తప్పవు

**-బాల కార్మికులు కనిపిస్తే వెంటనే 1098, డయల్ 100కు సమాచారం ఇవ్వండి**

**-రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్**

**సూర్య-గోదావరిఖని:**

చిన్నపిల్లలతో వెట్టి చాకిరి చేపించే వారి పట్ల చట్ట పరిధిలో అత్యంత కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ సందర్భంగా జులై మాసం మొత్తం ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, జైపూర్, బెల్లంపల్లి, పెద్దపల్లి, గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో జూలై మాసంలో నిర్వహించబోయే ఆపరేషన్ ముస్కాన్ లో పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్, ఎడ్యుకేషన్, చైల్డ్ ప్రొటెక్షన్, హెల్త్ డిపార్ట్మెంట్ తో పాటు తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఉంటారని పేర్కొన్నారు. ప్రతి పోలీసు డివిజన్ పరిధిలో ఒక ఎస్సై, నలుగురు సిబ్బందితో టీం లు ఏర్పాటు చేసి అందరి సమన్వయంతో విధులు నిర్వర్తించి ఇక్కడి కమిషనరేట్ పరిధిలో బాల కార్మికులు అనే పదం వినబడకుండా చేయడం జరుగుతుందని సీపీ వివరించారు. 18సంవత్సరాల లోపు తప్పిపోయిన, తల్లిదండ్రులచే వదిలి వేయబడిన, వివిధ కారణాలవల్ల బాల కార్మికులుగా మారిన వారు కిరాణం, మెకానిక్ షాపులలో, హొటళ్లలో, వివిధ కంపెనీలలో పనిచేస్తూ.. రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్ కు పంపించడం జరుగుతుందని చెప్పారు. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన, వెట్టి చాకిరీ చేయిస్తున్నట్లు తెలిస్తే అట్టి వారిపై క్రిమినల్ కేసులు నమోదు నమోదు



చేయడం జరుగుతుందని, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలలో చిన్నపిల్లలతో పని చేపించే వారిపై నిత్యం నిఘా ఉంటుందని తెలిపారు. బాలల హక్కుల సంరక్షణ ద్వారానే సంపూర్ణ మానవ అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆ దిశగా అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళిక రుపొందించుకోని బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే వెంటనే 1098, డయల్ 100కు లేదా స్థానిక పోలీసులకు లకు సమాచారం అందించాలని, ఈ ట్రోల్ ఫ్రీ నెంబర్లు నిత్యం అందుబాటులో ఉంటాయని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని పోలీస్

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**సూర్య, వీణవంక**

అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం...... వీణవంక మండల పరిధిలోని గ్రామాలలో విలేజ్ పెట్రోలింగ్ డ్యూటీ చేస్తుండగా వీణవంక మండలం చల్లూరు గ్రామ శివారులో ట్రాక్టర్ బి.నెం. టిఎస్ 02 2143/0932 గల ట్రాక్టర్ ఇసుకతో లోడ్ తో రాగా ఆ ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్ లను ఇసుక రవాణా చేయుటకు ఏమైనా అనుమతి పత్రాలు ఉన్నాయా....? అని ప్రశ్నించగా.... ఏమి లేవని దొంగతనంగా చల్లూరు మానేరు వాగు లో నుండి తీసుకొని పోయి జమ్మికుంట పట్టణములో అమ్ముకుంటున్నామని చెప్పగా అట్టి ట్రాక్టర్ ను, డ్రైవర్, ఓనర్ ను పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి డ్రైవర్ శివరాత్రి కుమార్, ఓనర్ శివరాత్రి సంపత్ పైన కేసు నమోదు చేయడం జరిగిందని వీణవంక ఎస్ఐ టి. తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల పరిధిలో గల గ్రామాలకు చెందిన ట్రాక్టర్ యజమానులు, వేరే మండలాల వారు ఎవరైనా వీణవంక మండలంలో అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడనని వీణవంక ఎస్ఐ తెలిపారు.

# తెలంగాణలో 8 మంది ఐపీఎస్‌ల బదిలీ

**- వేములవాడ ఏ ఎస్పీ గా శేషాద్రిని రెడ్డి**

**సూర్య, వేములవాడ**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 8 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ సౌత్ ఈస్ట్‌జోన్ డీసీపీగా సుభాష్, కొత్తగూడెం ఓఎస్డీగా పరితోష్ పంకజ్,ములుగు ఓఎస్డీగా మహేష్ బాబాసాహెబ్, గవర్నర్ ఓఎస్డీగా సిరిశెట్టి సంకీర్త్, భద్రాచలం ఏఎస్పీగా అంకిత్ కుమార్, భైంసా ఏఎస్పీగా అవినాష్ కుమార్ వేములవాడ ఏఎస్పీగా శేషాద్రిని రెడ్డి, ఏటూరు నాగారం ఏఎస్పీగా శివమ్ ఉపాధ్యాయ లను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

# ఆల్ ఇండియా ర్యాంకర్ సాయికిరణ్ ను సన్మానించిన దుబాల శ్రీనివాస్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెలిచాల గ్రామానికి చెందిన నందాల సాయి కిరణ్ సివిల్స్ లో ఆల్ ఇండియా 27వ ర్యాంకు సాధించడం పట్ల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్ ఆయనకు అభినందనలు తెలిపి సన్మానించారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన పద్మశాలి ముద్దుబిడ్డ సాయి కిరణ్ సివిల్స్ లో విజయం సాధించడానికి చేసిన కృషిని ప్రతి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కోచింగ్ కు సరిపడా ఫీజులు చెల్లించలేక ఇంటి దగ్గరే చదువుకొని సివిల్స్ లో ఆల్ ఇండియా 27వ ర్యాంక్ సాధించడం గొప్ప విషయం అన్నారు. ఇట్టి కార్యక్రమంలోబీజేపీ కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్ తో పాటు మెతుకు సత్యం , బైరి ప్రకాష్ ,దూడం శ్రీనివాస్ తవుటం రాజమౌళి తదితరులు ఉన్నారు.



# జ్యోతిష్మతి ప్రాంగణంలో ఘనంగా సాయిబాబా దేవాలయ వార్షికోత్సవం

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండల పరిధిలోని జ్యోతిష్మతి ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ( అటానమస్ ) కళాశాల ఆవరణలో గల సాయిబాబా ఆలయం 9వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారులు వేద శ్లోకాల మంత్రోచ్ఛరణ ల మధ్య సాయిబాబా దేవుడికి అభిషేకం సహ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలయ ప్రాంగణాన్ని వివిధ రకాల పూలతో, మామిడి అరటి ఆకులు తోరణాలతో అలంకరించారు ఆలయ ప్రాంగణం రంగుల మయం చేశారు. మధ్యాహ్న హారతికి జ్యోతిష్మతి విద్యాసంస్థల చైర్మన్ జువ్వాడి సాగర్ రావు చైర్ పర్సన్ జువ్వాడి విజయ, సెక్రటరీ కరెస్పాండెంట్ సుమిత్ సాయి ప్రిన్సిపాల్ డాక్టర్ కె ఎస్ రావు డీన్ అకాడమిక్ డాక్టర్ పి. కె.వైశాలి వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థు లు అధిక సంఖ్యలో పాల్గొని సాయిబాబా యొక్క కృపాకటాక్షములను కలిగియున్నారు. అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు మిఠాయిలు పంపిణీ అన్నదాన కార్యక్రమం చేశారు.

# అత్యవసర మహాజన సభ సమావేశం..

**సూర్య చిగురుమామిడి.....**



తెలంగాణ ప్రభుత్వం,జిల్లా సహకార అధికారి ఆదేశాల మేరకు ఈనెల 3న బుధవారం అత్యవసర మహాజన సభ సమావేశం చిగురుమామిడిలో నిర్వహిస్తున్నట్లు సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ మధ్యాహ్నం మూడు గంటలకు చిగురుమామిడి రైతు వేదికలో మహజన సభ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలో ఎజెండా అంశంగా రైతు భరోసా(రైతు బంధు)పై రైతుల నుండి సలహాలు, సూచనలను స్వీకరించి,సంబంధిత అధికారులకు పంపనున్నట్లు తెలిపారు. సంఘం సభ్యులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రమణారెడ్డి కోరారు.

## సిరిసిల్ల గీతా ప్రచార సేవా సమితి ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల గీతా ప్రచార సేవా సమితి అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు రాపెల్లి లక్ష్మీనారాయణ, పాలిస్టర్ అసోసియేషన్ ఆడెపు భాస్కర్ కి ఆత్మీయ సత్కారం.సోమవారం రోజున గాంధీనగర్ హనుమాన్ మందిర్ లో సిరిసిల్ల గీతా ప్రచార సేవా సమితి ఆధ్వర్యంలో కోడం నారాయణ అధ్యక్షతన శ్రీ డాక్టర్ జనపాల శంకరయ్య కార్యనిర్వహణలో అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు రాపెల్లి లక్ష్మీనారాయణ, పాలిస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆడెపు భాస్కర్ లకు ఆత్మీయ సత్కారం ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు కోడం నారాయణ మాట్లాడుతూ మాకు ఆత్మీయులు గీతా ప్రచార సేవా సమితికి అండదండలు అందిస్తున్నందుకు వారిని ఆత్మీయ సత్కారాన్ని అందజేస్తున్నామ న్నారు.డాక్టర్ జనాపాల శంకరయ్య మాట్లాడుతూ రాజకీ



యలలోనూ,ఆధ్యాత్మికంలోనూ రాపెల్లి లక్ష్మీనారాయణ,ఆడెపు భాస్కర్ గీతా ప్రచార సమితికి వెన్నముకగా,ఆర్థికంగా, జ్ఞాన యజ్ఞా లకు అండదండలందిస్తూ మమ్ములను ముందుకు నడిపిస్తున్నందుకు వారికి ఘనంగా సత్కరిస్తు న్నామని అన్నారు.ఉపాధ్యక్షులు ఏనుగుల ఎల్లయ్య మాట్లాడుతూ భగవద్గీత అందరూ చద వాల్సిందే మన కార్యక్రమాలకు లక్ష్మీనారాయణ గారు భాస్కర్ గారు అండగా ఉంటారన్నారు.రాపెల్లి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో భగవద్గీత ఉండాల్సి ందేనని,ఈ సత్కారం నా ఒక్కనికి కాదని ఇందులో ఉన్న వారందరికీ జరిగినట్లుగానే నేను భావిస్తున్నానని,నామీద ఉన్న అభిమానానికి గుర్తుగా భావిస్తున్నానని,ఎల్లవేళలా మీకు అండగా ఉంటానని అన్నారు.ఆడెపు భాస్కర్ మాట్లాడు తూ సిరిసిల్ల పట్టణంలో ఇంటింటికి తిరుగుతూ భగవద్గీత ప్రచారం చేస్తున్నందుకు అభినందిస్తూ, మమ్ములను గౌరవించినందుకు మీకు అండగా ఉంటామన్నారు.నారాయణ ఆనంద స్వామి మాట్లాడుతూ భక్తులంటే భగవద్గీతయని మన సంప్రదాయంలో విడదీయ లేని అనుబంధమని అన్నారు.అందుకే ప్రతి ఒక్కరి చేతులో భగవద్గీత ఉండాలని,ప్రతి రోజు ఒకటి రెండు శ్లోకాలు చదవ డం వల్ల అదే మనల్ని ధర్మ మార్గం వైపు పయనింపజేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గజ్జెల్లి రామచంద్రం,అన్నారపు కృష్ణ హరి,వేముల బక్కయ్య,కొక్కుల రాజేశం,గడ్డం కౌసల్య,బూర సారంగం,భక్తులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ ఈఓ గా బాధ్యతలు స్వీకరించిన వినోద్ రెడ్డి

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వం స్వామివారి నూతన ఆలయ కార్యనిర్వహణాధికారి గా బదిలీపై వచ్చిన కె. వినోద్ రెడ్డి డిప్యూటీ కమీషనర్ రాజన్న దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం కళ్యాణ మండపంలో ఆలయ అర్చకులచే వేదోక్త ఆశీర్వచనం పొందిన తర్వాత ఈఓ కార్యాలయంలో ఇంచార్జి కార్యనిర్వహణాధికారి గా సోమవారం బాధ్యతలు చేపట్టారు.వారి వెంట ఆలయ ఈ ఈ రాజేష్, డి ఈ లు రఘునందన్, ఏఈఓ లు హరికిషన్,ప్రతాప నవీన్, బ్రాహ్మణగారి శ్రీనివాస్,ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు, నటరాజ్,నాగుల మహేష్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు,ఈఓ సిసి ఎడ్ల శివ సాయి,ఆలయ అధికారులు ఉన్నారు.

## ప్రజా సమస్యల పై అధికారులు సత్వరమే స్పందించి పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ -ప్రజావాణి లో 196 దరఖాస్తులు**

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**



ప్రజల సమస్యల పై అధికారులు సత్వరమే స్పందించి పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో ఆయా శాఖలకు అన్ని కలిపి మొత్తం 196 దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఉదయ్ కుమార్ కు ఘనంగా సంఘ స్వామి సన్మానం

**సూర్య,వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది కొల్లూరి ధర్మేందర్- సుశీల గారి తనయుడు డాక్టర్ ఉదయ్ కుమార్ ను జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని తులసి ఆసుపత్రిలో సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సంఘ స్వామి యాదవ్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ మూలే,పట్టణ కార్యదర్శి లింగంపల్లి కిరణ్,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రేగుల రాజేశం,బొజ్జ చంద్రమోహన్, కొల్లూరి అమర్,నాగుల సురేష్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలకు అనుమతులు లేకుండా విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేయడం, పాఠ్య పుస్తకాలను అధిక రేటుకు అమ్ముతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని టిఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల నిర్వహకుల వల్ల విద్యార్థుల తల్లిదండ్రులకు భారంగా మారాయని,జిల్లాలోని పాఠశాలలకు ఎలాంటి గుర్తింపు లేకుండా నిర్వహిస్తున్నారని అన్నారు. అట్టి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరడం జరిగిందన్నారు.దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ విద్యాశాఖ సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి జిల్లా నాయకుడు మట్టే శ్రీనివాస్, నాయకులు అరవింద్,వెంకటేష్,వావిలాల సాయి,శ్రీను,అరవింద్ పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవో బాధ్యతలు స్వీకరణ

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్లపల్లి మండల నూతన ఎంపిడివో గా కుందారపు లక్ష్మీనారాయణ భాధ్యతలు స్వీకరించారు. అనంతరం మర్యాద పూర్వకంగా ఎంపీపీ పడిగల మానస రాజును కలిసారు.

## ప్రభుత్వ విప్ ను కలిసిన టెక్స్ టైల్ పార్క్ యజమానుల సంఘం నూతన కమిటీ సభ్యులు

**సూర్య తంగళ్లపల్లి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను టెక్స్ టైల్ పార్క్ యజమానుల సంఘం నూతన కమిటీ అధ్యక్షులు అన్నల్ దాస్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు వేముల శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శి అంకారపు కిరణ్ కుమార్, కోశాధికారి యెల్లే లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి కట్టేకొల శివశంకర్, కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు.

## అవినీతికి పాల్పడిన హెడ్ కానిస్టేబుల్ సాంబశివరావు ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన మల్టీ జోన్ -1ఐజి

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ లో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ సాంబశివరావు పై వచ్చిన అవినీతి ఆరోపణలపై జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ దర్యాప్తు చేసి నివేదిక ఐ.జి పంపాగా అట్టి నివేధిగా ఆధారంగా హెడ్ కానిస్టేబుల్ సాంబశివరావు పై వచ్చిన అవినీతి ఆరోపణలు నిజం కావడం తో సోమవారం రోజున మల్టీ జోన్ -1 ఇంచార్జ ఐ.జి సుధీర్ బాబు ఐపీఎస్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఆర్థిక సాయం అందజేత

**- కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు.. కూస రవీందర్..**

**సూర్య బోయినపల్లి.**



రెండు కిడ్నీలు చెడిపోయి హాస్పిటల్లో చూపెట్టుకునే స్తోమత లేక పోతున్న కొదురుపాక కు చెందిన అబ్దుల్ బాసిద్ కు మేము అండగా ఉన్నామంటూ ముందు వచ్చి అపన్న హస్తం అందించి 33000 ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూసరవీందర్ వివరాల్లోకెళ్తే కోదురుపాక కు చెందిన అబ్దుల్ బాసిద్ గత కొన్నేళ్ల క్రితం నీలోజిపల్లి లోని ప్రభుత్వ పాఠశాలలో అటెండర్ గా పని చేశాడు .కూస రవీందర్ తో పాటు పలువురు అదే పాఠశాలలో బాసిద్ పని చేసిన కాలం లో విద్యను అభ్యసించారు.కాగ ఇటీవల బాసిద్ అనారోగ్యం బారిన పడి రెండు కిడ్నీలు చెడిపోవడంతో విషయం తెలుసుకున్న కూస రవీందర్ మరి కొంతమందికి సమాచారం అందించగా తలో కొంత డబ్బులు ఆర్థిక సహాయం చేయగా కొత్తపల్లి మండలం మల్కాపూర్ లోని భాసి నివసిస్తున్న ఇంటికి వెళ్లి 33,000 ఆర్థిక సహాయాన్ని కూస రవీందర్ తో పాటు మరి కొంతమంది అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు మంత్రి పొన్న ప్రభాకర్ దృష్టికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ పరంగా ఆదుకునేలా చూస్తానని కూస రవీందర్ తెలిపారు. అలాగే ఎవరైనా దాతలు ఉన్న బాసీద్ ను ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట హరికృష్ణ, చెంచు నాగరాజు తో పాటు పలువురు ఉన్నారు.

## ట్రస్ట్ శాశ్వత అన్నదాతలుగా రామడుగు కుటుంబ సభ్యులు

**-రామడుగు బాలప్రసాద్ జ్ఞాపకార్ధం రూ.50001 విరాళం అందజేత**

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణానికి చెందిన "మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్" సభ్యులు రామడుగు శ్రీలత, రామడుగు శరత్ చంద్ర- ప్రజ్ఞ దంపతులు, రామడుగు సాయిచంద్ర-శిరీష దంపతులు రామడుగు రవిచంద్ర-శార్వాణీ దంపతులు కీ.శే.రామడుగు బాలప్రసాద్ దశమ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం దివంగత రామడుగు బాలప్రసాద్ జ్ఞాపకార్థం ట్రస్ట్ ద్వారా నిర్వహించే నిత్యాన్నదాన సేవా కార్యక్రమంలో భాగంగా శాశ్వత అన్నదాతలుగా రూ. 50001 విలువగల చెక్కును మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కు అందజేశారు.ఈ సందర్భంగా శాశ్వత అన్నదాతలు రామడుగు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ట్రస్టు ద్వారా గత కోవిడ్ సమయం నుంచి నిత్యం అన్నార్థులకు అన్నదాన సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని,సదరు ట్రస్టుకు రామడుగు బాలప్రసాద్ జ్ఞాపకార్ధం మావంతుగా సహకారం అందించాలనే సదుద్దేశంతో రూ.50001విరాళం అందించడం జరిగిందని, ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ట్రస్టు ద్వారా నిర్వహించే పలు సామాజిక సేవా కార్యక్రమాలు,అన్నదాన సేవా కార్యక్రమాలకు సహకారం అందించాలని కోరారు.అనంతరం ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ శాశ్వత అన్నదాతలుగా ట్రస్ట్ కు విరాళంగా అందించడం అభినందనీయమని, రామడుగు కుటుంబ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగిందని,ట్రస్టు ద్వారా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాలకు సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, రామడుగు వారి కుటుంబ సభ్యులు, మీడియా మిత్రులు వొడ్యాల వేణు, రాపెల్లి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రింటర్,ఎలక్ట్రికల్ బెల్ వితరణ

**సూర్య ముస్తాబాద్**

సిద్దిపేట వాస్తవ్యులు వివిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ వంగ మహేందర్ రెడ్డి 25 వేల రూపాయల విలువైన ప్రింటర్,ఎలక్ట్రిక్ బెల్ ను అవునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వితరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమములో ప్రధానో ఫాద్యాయులు మద్దికుంట లక్ష్మణ్,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - ప్రజావాణిలో 370 దరఖాస్తుల స్వీకరణ**

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్, అధికారులతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజావాణి దరఖాస్తులను వెంట వెంటనేపరిష్కరించాలన్నారు. అలాగే హైదరాబాద్ నుంచి వచ్చే ప్రజా దర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను క్లియర్ చేయాలని సూచించారు. ప్రజావాణి, ప్రజా దర్బార్ దరఖాస్తులను పెండింగ్లో పెట్టవద్దని పేర్కొన్నారు. ప్రజావాణికి మొత్తం 370 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో కరీంనగర్ మున్సిపల్ కార్యాలయానికి 50, డిపిఓ కార్యాలయానికి 26, పోలీస్ కమిషనర్ కార్యాలయానికి 13, కరీంనగర్ ఆర్డీవో కార్యాలయానికి 16, హుజురాబాద్ ఆర్డీవో కార్యాలయానికి 11, ఎస్ఈ ఎన్పీడీసీఎల్ కార్యాలయానికి 16,



మానకొండూర్ తహసిల్దార్ కార్యాలయానికి 18, కరీంనగర్ రూరల్ కార్యాలయానికి 14, వీణవంకలో 13, తిమ్మాపూర్ 11, కొత్తపెల్లి తహసీల్దార్ కార్యాలయానికి 10 దరఖాస్తులు వచ్చాయి. వీటిని పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ధరణి పెండింగ్ దరఖాస్తులను తహసిల్దార్లు యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. తహసిల్దార్ లాగిన్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో 100% పూర్తి చేయాలని, వీటి పై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని పేర్కొన్నారు. ఒక అప్లికేషన్ పెండింగ్లో ఉండవద్దని పేర్కొన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాలల పనులకు సంబంధించిన ఎంబీ రికార్డులను ఇంజనీరింగ్ అధికారులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు దాదాపు పూర్తి అయ్యాయని తెలిపారు. వీటికి సంబంధించిన ఎంబి రికార్డులు వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు. రికార్డులు పూర్తి చేస్తేనే బిల్లులు మంజూరు అవుతాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బూట్లు త్వరలో అందిస్తామని చెప్పారు. ఇందుకు సంబంధించిన మెజర్మెంట్లు పక్కగా తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్, డీఆర్ఓ పీ పవన్ కుమార్, కరీంనగర్, మానకొండూర్ ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు, కలెక్టరేట్ ఏవో సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో భాగంగా డివిజన్ బాట పట్టిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

## -గడపగడపకు వెళ్లి సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కారం

**సూర్య-గోదావరిఖని:**

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చుకోవడంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తనదైన శైలిలో ముందుకు దూసుకు వెళ్తున్నారు. ఈ మేరకు సోమవారం రామగుండం నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కలసి స్థానిక 38 వ డివిజన్ ఇందిరానగర్, సంజయ్ గాంధీనగర్, శాంతినగర్ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ గడపగడపకు వెళ్లి ప్రజల కష్ట సుఖాలను తెలుసుకుంటూ కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం కనిపించింది. దీంతో ఇది కదా ప్రజాపాలన అంటూ పలువురు కితాబు నివ్వడం కనిపించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం నగర అభివృద్ధి కొరకు రూ.100 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలవడం జరిగిందని, మరో రూ.20 కోట్ల విలువైన పనులు వివిధ దశలలో ఉన్నాయని తెలిపారు. నగరంలో వసతుల కల్పనలో సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్ సిఎల్ తదితర పరిశ్రమలను భాగస్వాములను చేసి ఆయా సంస్థల సిఎస్ఆర్ నిధులతో కూడా అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని వివరించారు. త్వరలో ఇంటి నిర్మాణం కొరకు స్థలం ఉన్న పేద వారికి రూ.5 లక్షలు మంజూరు చేయడం జరుగుతుందని, ఇంటి యాజమనులు తమ ఇంట్లో చుట్టు ప్రక్కల



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. యాజమనులు తమ ఖాళీ స్థలంలో పెరిగిన చెట్ల పొదలు, తుప్పలు, పిచ్చి చెట్లను వెంటనే తొలగించుకోవాలని, వర్షాకాలంలో అంటూ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్న దృష్ట్యా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. వర్షాకాలంలో వరద నీరు ఇంట్లోకి రాకుండా కాలువల ద్వారా వర్షపు నీరు సాఫీగా ప్రవహించేటట్లు పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ సానిటేషన్ అధికారులను ఆదేశించారు. పెద్ద కాలువను ఆర్ఎఫ్ సిఎల్ సంస్థ నిర్మించాలని సూచించారు. సంజయ్ గాంధీ నగర్ రైల్వే ట్రాక్ సమీపంలో అప్రోచ్ రోడ్డు నిర్మించాలని, పార్కు ఏర్పాటు చేయాలని ఆర్ఎఫ్ సిఎల్ అధికారులను ఆదేశించారు. ఆర్ఎఫ్ సిఎల్, ఎన్టీపీసీ సంస్థల సహకారంతో ఇందిరా నగర్ చౌరస్తా నుండి గౌతమి నగర్ చౌరస్తా వరకు డివైడర్ నిర్మించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, దశల వారీగా అన్ని వీధుల్లోనూ రోడ్లు నిర్మించాలని ఆదేశించారు. ఇందిరా నగర్ లో రోడ్డు మధ్యలో ఉన్న బోర్ వెల్ తొలగించి ప్రక్కకు మరొకటి ఏర్పాటు చేయాలని, డివిజన్ లో అవసరమైన చోట్ల కొత్త స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసి వీధి దీపాలు అమర్చడం ద్వారా విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ఉంటాయని చెప్పారు. తదుపరి సంజయ్ గాంధీ నగర్ ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన వేదిక వద్ద ప్రజల నుండి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వినతి పత్రాలు స్వీకరించారు. ప్రజలు, డివిజన్ నాయకులు, స్థానిక కార్పొరేటర్ తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలపై స్పందించిన ఆయన అక్కడికక్కడే ఆ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే బస్సులో స్కూల్ కి వెళ్తున్న విద్యార్థులతో ఎమ్మెల్యే కరచాలనం చేసి వారితో సెల్ఫీ లు దిగి వారితో కాసేపు ఆనందంగా గడిపారు. అనంతరం శ్రీ చైతన్య పాఠశాల ప్రహరీ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో రాజ్ ఠాకూర్ మొక్కలు నాటి వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జంగపల్లి సరోజన, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, ఎండి.ముస్తఫా, నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్, ఈఈ రామన్, రామగుండం తహశీల్దార్ కుమారస్వామి, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ కృపాభాయ్, ఆర్ఎఫ్ సిఎల్ మేనేజర్ మయాంక్ ధావన్, ఎన్టీపీసీ అధికారి చంద్ర, ట్రాన్స్ కో ఏఈ జహంగీర్, మాజీ మేయర్ జాలి రాజమణి, నాయకులు పాతపల్లి ఎల్లయ్య, ధీటి బాలరాజు, విశ్వతేజ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పై గుంతల మయం...

## - అధికారులు ఎక్కడ?

**సూర్య, శంకరపట్నం**

ఇటీవల కురిసిన భారీగా వర్షం కారణంగా మండల తాసిల్దార్ కార్యాలయం దాటి మూల మలుపు నుంచి అంబాల్ పూర్ గ్రామం వెళ్లే దారిలో రోడ్డు పై గుంతల మయంగా మారింది. ఇది సంబంధిత అధికారులు పట్టించుకోరా! అని ప్రజలు పలు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై కంప చెట్లు రోడ్డుకు అడ్డంగా ఉన్నాయని వాహనదారులకు అసౌకర్యంగా ఉన్నాయని వాటిని అధికారులు వెంటనే తొలగించి ,వాహన దారులు విద్యార్థులు మాట్లాడుతూ. గత కొద్దిరోజుల రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు విస్తారంగా వాహనదారులకు ఇబ్బందులు కలిగే విధంగా పెరిగాయి అన్నారు. దీని వలన ప్రజలు అసౌకర్యానికి గురౌతున్నారు. ఆటో, బైక్ స్కూల్ పిల్లల సైకిల్ ఇతర వాహనాలలో అటు ఇటు వస్తే కంప చెట్లు కళ్ళకు, చేతులకు తగిలి యాక్సిడెంట్లు ఐ రక్తగాయాలు అవుతున్నాయి వారు అన్నారు.



రాత్రి సమయంలో లైట్లు కూడా లేవని దీని వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది అన్నారు. అధికారులు స్పందించి గుంతలను కంప చెట్లను వెంటనే తొలగించాలని కోరారు.

# అమ్మ చూపు సజీవం...

## - నేత్రదానంతో ఇద్దరికి చూపు...

**సూర్య, జమ్మికుంట రూరల్**



ఆ అమ్మ మృతి చెందినప్పటికీ, ఆమె చూపు మాత్రం సజీవంగానే ఉంది. నేత్రదానంతో ఇద్దరు అంధులకు కుటుంబ సభ్యులు చూపును ప్రసాదించి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం మోత్కులగూడెం గ్రామ నివాసి ముక్కా స్వరూప హార్ట్ ఎటాక్ తో సోమవారం మృతి చెందారు. వారి సమీప బంధువైన వెంకన్న సదాశయ ఫౌండేషన్ సభ్యుడు నేత్రదానంపై అవగాహన కల్పించగా ఒప్పుకోవడంతో, కరీంనగర్ జిల్లా సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు నరహరి ఆధ్వర్యంలో వరంగల్ ఎల్వీపి టెక్నిషియన్ లక్ష్మణ్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపడం జరిగింది. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భర్త ముక్కా కృష్ణమూర్తి, కుమారుడు, కోడలు శ్రవణ్ కుమార్, శిరీష లకు, కూతుర్లు, అల్లుండ్లు శైలజ, రాజు, సరిత, వివేక్ లకు, అవగాహన కల్పించిన డీలర్ వెంకన్నకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి వాసు, నరహరి, లగిశెట్టి చంద్రమౌళి, బంధు మిత్రులు, అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.



# వరద నీటి ద్వారా ముంపు ప్రాంతాల్లో ఇబ్బందులు రాకుండా చర్యలు

**-సిరిసిల్లలోని పలు కాలనీల్లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలన**

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల పట్టణంలోని పలు ముంపు ప్రాంతాల్లో వర్షాలతో వచ్చే వరద నీటి ద్వారా ప్రజలకు ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో సిరిసిల్ల లోని శ్రీ నగర్ కాలనీ, శాంతి నగర్, పద్మనగర్లో కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ లావణ్య తో కలిసి ఆయా ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో సోమవారం ఉదయం పరిశీలించారు. పద్మనగర్ ఈటీపీ నుంచి శ్రీనగర్ కాలనీ, శాంతి నగర్ ప్రాంతాల మీదుగా మానేరులో వరద నీరు కలిసి స్థలాలను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. వర్షాలతో వచ్చే వరద ముంపుతో ప్రజలకు ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. పక్కా ప్రణాళికతో పనులు చేయాలని ఆదేశించారు. నాళాల్లో ఎలాంటి చెత్త లేకుండా చేసి వరద నీరు సాఫీగా వెళ్లేలా చూడాలని పేర్కొన్నారు. ఈ పర్యటనలో సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ లావణ్య, డీఈఈ ఈ ప్రసాద్, ఏఈ స్వామి, టెక్నికల్ ఆఫీసర్ వెంకటేష్, టీపీ ఎస్ లు వినయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి.

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించా లని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ , జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.ధరణి భూ సమస్యలకు సంబంధించి ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ స్వీకరిస్తూ సదరు దరఖాస్తు ప్రస్తుత స్థితిగతులను ఆన్ లైన్ లో పరిశీలించి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత తహసీల్దార్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి రామగుండం ఏరియా-1 లో 103 శాతం బొగ్గు ఉత్పత్తి

## - వివరాలు వెల్లడించిన ఏరియా జిఎం చింతల శ్రీనివాస్

**సూర్య-గోదావరిఖని:** సింగరేణి సంస్థ రామగుండం ఏరియా-1 పరిధిలోని బొగ్గు గనులు జూన్ మాసంలో సాధించిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ వెల్లడించారు. జూన్ మాసంలో 3,58,900 టన్నుల బొగ్గు ఉత్పత్తి కి గాను 3,70,418 టన్నులతో 103 శాతం ఉత్పత్తి సాధించడం జరిగిందని పేర్కొన్నారు. అదే విధంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఆర్జీ-1 ఏరియా 49,40,000 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం జరిగిందని తెలిపారు. సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆదేశాల మేరకు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనలో భాగంగా గోదావరిఖని పట్టణంలోని తిలక్ నగర్ డౌన్ లో ఉన్న పాత సింగరేణి స్కూల్ భవనాన్ని ఆధునీకరించి "స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ సెంటర్" గా మార్చడం జరిగిందని, దీనిని త్వరలోనే ప్రారంభించుకోవడం జరుగుతుందని జిఎం తెలిపారు. మొత్తం 38 కోర్సులలో ఇక్కడ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని, దీంతో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభించే అవకాశాలు ఉంటాయని చెప్పారు. తన ఏరియాలో ఇప్పటి వరకు 1693 మంది ఉద్యోగులు మెడికల్ ఇన్వాలిడేషన్ కాగా 1491 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందించటం జరిగిందని, అదే విధంగా 131 మందికి రూ.25 లక్షల చొప్పున ఒకేసారి సెటిల్మెంట్ చేయడం జరిగిందని చెప్పారు. 14 మందికి ఎం.ఎం.సి ద్వారా నెలకు రూ.26 వేల చొప్పున ఇవ్వడం జరుగుతుందని, ఇప్పటి వరకు రామగుండం ఏరియా-1 లో మొత్తం 1679 మందికి లబ్ది చేకూరటం జరిగిందని జిఎం వివరించారు.



సి.పి.ఆర్.ఏం.ఎస్ ద్వారా ఇప్పటి వరకు 5788 మందికి మెడికల్ కార్డ్ లను పదవి విరమణ పొందిన కార్మికులకు అందించటం జరిగిదని, వాటిలో 4821 మంది తమ కార్డులు రెన్యూవల్ చేసుకున్నారని, ఇంకా 967 మంది రెన్యూవల్ చేసుకోవాల్సి ఉంది అని తెలిపారు. సింగరేణి కార్మికులు వారి కుటుంబాలు నివసిస్తున్న కాలనీలకు శాశ్వత త్రాగు నీరు అందించడంలో భాగంగా జిడికె-1, 3 ఇంక్లైన్ ఫ్యాన్ హౌస్ సమీపంలో 35 ఎం.ఎల్.డి రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ ప్లాంట్‌ల నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగినదని, రూ.18 కోట్ల వ్యయంతో ఇట్టి నిర్మాణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. అదేవిధంగా 17 ఎం.ఎల్.డి మురుగు నీటి శుద్ధి ప్లాంట్ త్వరలోనే అందుబాటులోకి రావడం జరుగుతుందని, వివిధ కాలనీల నుండి వచ్చిన మురుగు నీరు శుద్ధి చేసి వివిధ అవసరాలకు వినియోగించుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రాబోయే కాలంలో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను రక్షణతో సాధించుకోవాల్సిన అవసరం ఉందని జిఎం చింతల శ్రీనివాస్ కోరారు.

# బ్యాంక్ డే దినోత్సవ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పుర్ మండలం ఎస్.బి.ఐ 69వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ ఎస్.బి.ఐ బ్యాంకు లో సోమవారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సీనియర్ ఖాతాదారులతో కేక్ కట్ చేసి బ్యాంక్ ఖాతాదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ బి.వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ మేనేజర్ రాజేశం, సిబ్బంది కుమారస్వామి, సతీష్, సుమన్, వెంకటేష్, విజయ్ కుమార్ తో పాటు అధిక సంఖ్యలో ఖాతాదారులు పాల్గొన్నారు.

# రైలు కిందపడి వ్యక్తి దుర్మరణం

**సూర్య ముత్తారం**



ముత్తారం గ్రామానికి చెందిన ఆకుల మొగిలి (45) రైలు కిందపడి దుర్మరణం చెందాడు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కూనారం రైల్వే గేట్ వద్ద సోమవారం మధ్యాహ్నం తెలంగాణ ఎక్స్ప్రెస్ రైలు కిందపడి మృతి చెందాడు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతుడికి భార్య సమత, ఇద్దరు కుమారులు అజయ్, సతీష్ ఉన్నారు. మృతదేహం వద్ద బంధువుల రోదనలు పలువురిని కలిసివేసాయి.

# లైన్స్ క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య యాదవ్ కు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



లైన్స్ క్లబ్-సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా లైన్స్ క్లబ్ డైరెక్టర్ ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య యాదవ్ ని లైన్స్ క్లబ్ సభ్యులు అందరూ ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ మందులు వ్యాధులను నయం చేస్తాయి కానీ వైద్యులు మాత్రమే రోగాలను నయం చేయగలరు అన్న మాట డాక్టర్లకు సరిగ్గా సూటవుతుందని అన్నారు. డాక్టర్ శరణ్య ప్రకృతి వైద్యం ద్వారా మందుల, ఆపరేషన్ అవసరం లేకుండా దీర్ఘకాలిక వ్యాధులను ప్రకృతి వైద్యం ద్వారా నయం చేయడం జరుగుతుందన్నారు. వైద్య రంగం తో పాటు సేవా రంగంలో కూడా అనేక కార్యక్రమాలు చేపడుతున్న డాక్టర్ శరణ్య ను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని లైన్స్ క్లబ్ సభ్యుల తరపున కోరారు. కష్టకాలంలో పనిచేసే డాక్టర్లు అందిస్తున్న సేవలను స్మరించుకోవడం కచ్చితంగా అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సెక్రటరీ అబ్బు కేశవ రెడ్డి, కలవచర్ల మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య మరియు లైన్స్ క్లబ్ సభ్యులు కళాధర్ రెడ్డి, దొంతుల సురేష్,దొడ్ల శ్రీనివాస్,మధుకర్ రెడ్డి,సత్య రెడ్డి, రాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



# రైతు భరోసా పై అభిప్రాయాల సేకరణ..!

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలంలోని గుండారం రాజేంద్రనగర్ లో గల రైతు వేదికలో పి. ఏ. సీ. ఎస్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా రైతు భరోసా పై సోమవారం అభిప్రాయాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు రైతులను అభిప్రాయాలు కోరగా.. పలువురు రైతులు రైతు భరోసా పై తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఐదు నుంచి పది ఎకరాల వ్యవసాయ భూమి కలిగి ఉండి, ఐటీ తో సంబంధం లేకుండా, పంటలు సాగు చేసే రైతులకు మాత్రమే రైతు భరోసా ద్వారా పెట్టుబడి సహాయం అందించాలని కోరారు. పంటలు సాగు చేయని భూములకు రైతు భరోసా పథకం వర్తింపు చేయవద్దు అంటూ కోరారు. పెట్టుబడి కోసం అందించే రైతు భరోసా సహాయం పంటల సాగుకు ముందు తప్పనిసరిగా సక్రమంగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, ఆడిటర్ ముపాసిర్, పి. ఏ. సి. ఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్, పి. ఏ. సీ. ఎస్ వైస్ చైర్మన్ చిందం తిరుపతి, డైరెక్టర్ లు, ఏ. ఈ. వో లు, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు కల్పించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల్లో మౌలిక సదుపాయాల సౌకర్యాలు కల్పించాలని కోరుతూ సోమవారం ఇంచార్జి ఎంపీడీవో శేషయ్య సూరికి బీ. ఆర్. ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ప్రభుత్వం నిధులు కేటాయించగా పాఠశాలలు ప్రారంభమై సుమారు 20 రోజులు గడుస్తున్నప్పటికీ టాయిలెట్స్, పారిశుద్ధ్యం, త్రాగునీరు కు సంబంధించిన పనులు పూర్తి కాలేదని పేర్కొన్నారు. కొన్ని చోట్ల ఎటువంటి పనులు ప్రారంభం కాకపోవడం వల్ల సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విన్నవించారు. పనుల నిర్వహణలో జాప్యానికి సంబంధించిన కారణాలు తెలుసుకుని సౌకర్యాలు కల్పించాలని తగు చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో బి. ఆర్. ఎస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, ఏ. ఎం. సి మాజీ డైరెక్టర్ గుర్రం లక్ష్మీమల్లు, నాయకులు నీలం శ్రీనివాస్, సాగర్ల పవన్, చొప్పరి శ్రీనివాస్,తోట రాజ్ కుమార్, తదితరులు ఉన్నారు.

# జూన్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన జీ.ఎం.లు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3, ఏపీఏ డివిజన్ లకు సంబంధించి జూన్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను ఆర్జీ-3 జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, ఎపిఎ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆర్జీ-3 జి.ఎం నరేంద్ర సుధాకర రావు మాట్లాడుతూ జూన్ నెలలో ఆర్జీ-3 ఏరియాకు నిర్దేశించిన 5.28 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 5.09 లక్షల టన్నులు అనగా 96 శాతం బొగ్గు ఉత్పత్తి తో పాటు, నిర్దేశించిన 38.70 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను 37.32 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 96 శాతం ఓ.బి(మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదే విధంగా 7.14 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. ఎపిఎ జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాకు జూన్ నెలకు నిర్దేశించిన 0.18 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.65 లక్షల టన్నులు అనగా 365 శాతం బొగ్గు ఉత్పత్తి తో పాటు, 0.63 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలన్నారు.

# నూతన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఈ నెల ప్రారంభం నుంచి అమల్లోకి రాబోతున్న నూతన చట్టాలపై కమాన్ పూర్ మండలంలోని ప్రజలకు అవగాహన కల్పించాలని కోరుతూ తహసీల్దార్ ఆరిపోద్దీన్ కు సోమవారం బీ. ఆర్. ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఐ. పి. సి స్థానంలో కొత్తగా వచ్చినటువంటి భారత న్యాయ సంహిత, నాగరిక్ సురక్ష, సాక్ష్య ఆదినయమ్ వంటి చట్టాలు అమలవుతున్నాయని వీటిపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు మండలంలోని గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఇట్టి సంబంధించిన విషయాల పై రెవెన్యూ శాఖ, సెర్ఫ్, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో బి. ఆర్. ఎస్ యూత్ మండల అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, ఏ. ఎం. సి మాజీ డైరెక్టర్ గుర్రం లక్ష్మీమల్లు, నాయకులు నీలం శ్రీనివాస్, సాగర్ల పవన్, చొప్పరి శ్రీనివాస్ లు ఉన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పందిళ్ళ గ్రామ అధ్యక్షులుగా ఓరుగంటి సదయ్య

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పందిళ్ళ గ్రామ అధ్యక్షులుగా ఓరుగంటి సదయ్య ఎన్నికయ్యారు. సోమవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం పందిళ్ళ గ్రామంలో సోమవారం భవన నిర్మాణ కార్మికులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా శ్రీరాంపూర్ మండల అధ్యక్షుడు అనుముల మధుకర్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సంఘం బలోపేతానికి కార్మికులందరూ సహకరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి కార్మికులకు ఇచ్చిన హామీలు అందవలసిన సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందే విధంగా పోరాటం చేసేందుకు కార్మికులందరూ సిద్ధంగా ఉండాలన్నారు. తద్వారా నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఓరుగంటి సదయ్య , ఉపాధ్యక్షులుగా పోతరవేన మహేష్, ప్రధాన కార్యదర్శిగా గుండబోయిన శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా డబ్బేట సంపత్, కోశాధికారిగా పోతరవేన కొమురయ్య, కార్యవర్గ సభ్యులుగా ఉదయ్ లను ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో తాపీ మేస్త్రీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాకవి సత్యంగౌడ్ కు జాతీయస్థాయి పురస్కారం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ కవి, రచయిత, మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు, ఆధ్యాత్మిక గురువు నాగుల సత్యం గౌడ్ కు జాతీయస్థాయి జ్ఞాన బుద్ధ పూర్ణిమ పురస్కార%శీ% లభించింది. స్వర్గీయ పివి నరసింహారావు జయంతి ఉత్సవాలు 2024 పురస్కరించుకొని, వేములవాడకు చెందిన తెలుగు వెలుగు సాహితీ సంస్థ వేదిక, విశ్వకర్మ వేద పురోహిత పాఠశాల శ్రీ విరాట్ విశ్వ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళాపరిషత్ ల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఫిలిం భవన్ లో ఆదివారం సత్యం గౌడ్ కు అవార్డులు బహుకరించారు. ఈ సందర్భంగా సాహిత్య రంగంలో సత్యం గౌడ్ చేస్తున్న సేవలను కొనియాడారు. మానవ విలువలను



పెంచడంలో ఆయన కృషి ఎనలేనిదని అన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత సత్యం గౌడ్ మాట్లాడుతూ సాహిత్య రంగానికి సమాజంలో విలువల పెరుగుదలకు తాను చేస్తున్న కృషికి అవార్డు రావడం సంతోషకరమని, ఈ అవార్డుతో నా బాధ్యత మరింత పెరిగిందని అన్నారు. పురస్కార కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పోలోజు రాజ్ కుమార్, గిన్నిస్ రికార్డ్ అవార్డు గ్రహీత, డాక్టర్ వంగల శాంతి కృష్ణచార్యులు, సినీ నటులు, ఆర్ఎస్ నంద, బ్రహ్మశ్రీ ఆర్ఎస్ భాస్కరాచార్యులు శర్మ, ఆర్ఎస్ డాక్టర్ వనబోజు మోహన్ రావు, అక్కనపల్లి యాదగిరి గౌడ్, వెంపటి శ్రావణి, సిహెచ్ జయలక్ష్మి, వీలు రమేష్ , మోహన్ రావు, నంద చంద్ర కుమార్, వెంకటరమణ, డాక్టర్ గాయత్రి సురేష్ రెడ్డి, సామాజిక కార్యకర్త డాక్టర్ ఎస్. అనిల్ కుమార్ శర్మ, సౌత్ ఇండియా చైర్మన్ కటకం రాజేంద్రప్రసాద్, పెండట సోము, రంగశెట్టి రమేష్, అడ్డంకి కృష్ణమాచారి, మానపాటి ప్రదీప్ కుమార్, డాక్టర్ పాడిశెట్టి విష్ణువర్ధన్, బ్రహ్మశ్రీ తుమ్మనపల్లి పూర్ణచంద్ర చార్యులు, పాడిశెట్టి గోపినాదాచార్యులు, జిలకర వెంకన్న, కనుగుల మోహన్, తాళ్లపల్లి స్వాతిక, వేములవాడ రాధిక, రచయిత కృష్ణమాచార్య, కళాకారుని రమాదేవి, కోమల కీర్తి, తెన్నటి మాస్టర్ గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## మానవ సమాజంలో వైద్యుల పాత్ర కీలకం

**- మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు**

**సూర్య,రాయికల్**

మానవ సమాజంలో వైద్యుల పాత్ర ఎంతో కీలకమని,తల్లిదండ్రులు జన్మనిస్తే, వైద్యులు పునర్జన్మ నిస్తారని మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు అన్నారు. సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రవి,డాక్టర్ శశికాంత్ రెడ్డి,డాక్టర్ ఉదయ్ కుమార్,డాక్టర్ వాణి,డాక్టర్ రజిత లను సాల్వాల,మెమోటోలతో ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యరంగంలో డాక్టర్ల నిస్వార్థ,అమూల్యమైన సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.అనంతరం నేషనల్ పోస్టల్ వర్కర్స్ డే సందర్భంగా రాయికల్ పోస్ట్ ఆఫీస్ ఉద్యోగస్తులను సాల్వాల,మెమెంటో తో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్ సి కాటిపెల్లి రామ్ రెడ్డి,మాజీ డిసీలు మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య,అధ్యక్షులు కొమ్ముల ఆదిరెడ్డి,కోశాధికారి గంట్యాల ప్రవీణ్,ఎలక్టెడ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి కట్ల నర్సయ్య,మాజీ అధ్యక్షులు కొమ్ముల ఆదిరెడ్డి,ఎద్దండి దివాకర్ రెడ్డి,దాసరి గంగాధర్,లయన్స్ క్లబ్ సభ్యులు వాసం ప్రసాద్,కొయ్యేడి మహిపాల్ రెడ్డి,కటకం కళ్యాణ్,కొత్తపెల్లి రంజిత్ కుమార్,ఆడెపు రాంప్రసాద్,బొమ్మ కంటి నవీన్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థులకు బస్సులు అందుబాటులో ఉంచాలి.

**- జిల్లా కలెక్టర్ కి వినతి**

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు కళాశాల సమయంలో ఆర్టీసీ బస్సులను అందుబాటులో ఉంచాలని రాయికల్ పట్టణ నాలుగో వార్డ్ కౌన్సిలర్ తురగ శ్రీధర్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. మండలంలోని ఆలూరు,వీరాపూర్, ధర్మాజి పెట్,తాట్లావాయి,ధావన్ పెల్లి వడ్డేలింగపూర్,కొత్తపేట,మూట పెల్లి,ఇటిక్యాల మీదుగా బస్సు రింగ్ రూట్ మ్యాప్ ఏర్పాటుచేసి, అట్టి రోడ్డు మీదుగా కాలేజీ సమయంలో విద్యార్థుల సౌకర్యార్థం ఉదయం 9:30 నుండి సాయంత్రం 4:30 నిమిషాల వరకు ఆర్టీసీ బస్సులను నడపాలని ఆయన జిల్లా కలెక్టర్ ను కోరారు.బస్సు సౌకర్యం లేనందున సకాలంలో విద్యార్థులు కళాశాలకు రాలేక పోతున్నారని, రవాణా సౌకర్యం లేక చదువు మానేసే పరిస్థితులు వస్తున్నాయని,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే పేద విద్యార్థులకు రవాణ సౌకర్యం కోసం బస్సులు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలో డాక్టర్స్ డే నీ పురస్కరించుకొని కోరుట్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖ డాక్టర్స్ గంద్ర దిలీప్ రావు, యేన్నమనేని అనూప్ రావు , రేగొండ రాజేష్ , పసునూరి మనోజ్ , గంద్ర అన్వేష్ , ముక్క ఇంద్రనీల్, పెండ్యాల రమేష్ , కట్కమ్ జగదీష్, ఒడ్నాల నరేష్, ఆడెపు అనురాగ్ లను సన్మానించిన కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కుందారపు మహేందర్, సెక్రటరీ శ్రీగద్దె నరేంద్ర,కోశాధికారి కొమ్ముల జగపతి రెడ్డి రీజియన్ చైర్మన్ పోతని ప్రవీణ్, జోన్ చైర్మన్ ఆడెపు కమల, %ూ=జ% లు గుంటుక ప్రకాష్, ఆడెపు మధు, అల్లాడి ప్రవీణ్, అలిమేళ్ల కిరణ్, గుంటుక సురేష్, వనపర్తి చంద్రమోహన్, కొండ బత్తిని కృష్ణ, గుంటుక మహేష్ తదితరులు పాల్గొన్నారు

## వైద్యులను సన్మానించిన జువ్వాడి

**సూర్య -కోరుట్ల**



ప్రపంచ వైద్యుల దినోత్స వాన్ని పురస్కరించుకొని కోరుట్ల పట్టణ ంలోని పలువురు వైద్యులను సీని యర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా వైద్యులు చేస్తున్న సేవలను కృష్ణారావు కొని యాడారు. వీరి వెంట కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షు లు తిరు మల గంగాధర్ కొంతం రాజం,పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్య కర్తలు ఉన్నారు.

## ప్రభుత్వ శిఖం భూమి కబ్జాపై ఫిర్యాదు చేసిన కార్పొరేటర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఒకటో డివిజన్ తీగల గుట్ట పల్లి పరిధిలోని ప్రభుత్వ శిఖం భూమిని కబ్జా చేస్తున్నారని, అట్టి స్థలాన్ని భూ కబ్జాదారుల నుండి కాపాడాలని కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ సోమవారం అదనపు కలెక్టర్, ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ ప్రఫూల్ దేశాయ్ కి ఫిర్యాదు చేసి వినతిపత్రం సమర్పించారు. ముఖ్యంగా తీగలగుట్టపల్లిలోని సర్వేనెంబర్ 103 లో నీ మాలకుంట వద్ద 15 ఎకరాల 31 గుంటల ప్రభుత్వ శిఖం భూమి ఉందని పేర్కొన్నారు. ఇట్టి శిఖం భూమిని కొంతమంది భూ కబ్జాదారులు ఆక్రమించుకొని కబ్జా చేస్తున్నారన్నారు. ఇక్కడి ప్రభుత్వ శిఖం భూమిని భూకబ్జాదారుల నుండి రక్షించడానికి తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మార్వో, సర్వేయర్లతో సర్వే చేయించి శిఖం భూమికి హద్దురాళ్ళు ఏర్పాటుచేసి , ప్రజా ప్రయోజనాలు అవసరాల కోసం ఇక్కడి భూమిని వినియోగించాలని ఆయన వినతిపత్రంలో కోరారు.

## ఉచిత కంటి వైద్య శిభిరం....

**సూర్య చిగురుమామిడి....**

చిగురుమామిడి మండల కేంద్రంలో శ్రీనివాస విజన్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. శ్రీనివాస విజన్ సెంటర్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 114 మందికి విచిత్ర కంటి పరీక్షలు నిర్వహించి అందులో 31 మందికి కంటి పొరలు ఉన్నట్లు గుర్తించినమని వారికి ఉచిత కంటి ఆపరేషన్ కై హైదరాబాద్ లోని పుష్పగిరి కంటి ఆసుపత్రికి ప్రత్యేక వాహనంలో పంపిస్తామని తెలిపారు. ఇప్పటివరకు 2100 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేసినట్టు శ్రీనివాస విజన్ సెంటర్ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కంటి పరీక్ష నిపుణులు అన్నారం సౌజన్య , కోరుకంటి సారయ్య ,మంద సతీష్ , సదానందం,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైద్యుల దినోత్సవ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



ప్రపంచంలో ఉత్తమమైన వృత్తుల్లో వైద్య వృత్తి ఒకటని, అలాంటి వైద్యులను సన్మానించడం మనను మనం సన్మానించుకోవడమేనని పలువురు అభిప్రాయపడ్డారు. సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరిం చుకొని బ్రహ్మకుమారిల ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులు డాక్టర్ సుధాకర్ రావు, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ రమణారెడ్డి, డాక్టర్ వాణిలత, డాక్టర్ రామలింగారెడ్డి, డాక్టర్ స్వాతి, డాక్టర్ నవీన్, డాక్టర్ చంద్రమౌళి, డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ నాగలింగం లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కారం చేశారు. వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఇంచార్జీ బ్రహ్మకుమారి వాణి, గుంటి రాజయ్య, శివరాత్రి ఈశ్వరయ్య, జ్యోతి రాణి తదితరులు పాల్గొన్నారు.



## మహేశ్వర దేవాలయానికి రెండు లక్షల విలువ గల వెండి ఆభరణాల సమర్పణ

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని నర్సింగా పూర్ గ్రామంలో గల శ్రీ ఉమా మహేశ్వర దేవాలయంలోని ఉమా మహేశ్వరునికి సోమవారం అదే గ్రామానికి చెందిన స్వర్గీయ ఆవాల బుచ్చి రెడ్డి జ్ఞాపకార్థం ఆయన ధర్మపత్ని శాంతా, ఆమె కుమార్తెలు సప్త, శ్వేత, అల్లుండ్లు రమణ, వినోద్ లు రెండు లక్షల 9500 విలువ గల వెండి ఆభరణాన్ని పురోహితులు ఫణీంద్ర శర్మ మంత్రోచ్చారణలు నిర్వహించగా వారు బహుకరించారు. కాగా గ్రామ మాజీ సర్పంచ్ గంగాడి సౌజన్య తిరుపతి రెడ్డి వారిని శాలువాలతో సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ కార్య క్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లకు తగిన న్యాయం చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ లో పనిచేసే ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లకు తగిన న్యాయం చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న సోమవారం ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు కి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్జీ-3 డివిజన్ లో టెండర్ నిబంధన వలి కి విరుద్ధంగా కొత్త నియామకాలు చేయుటకు సంబంధిత కాంట్రాక్టర్స్ ప్రయత్నాలు చేస్తున్నారని, టెండర్ లో ఇచ్చిన సంఖ్య పై 35 శాతం నుంచి 40 శాతం వరకు నియమించుటకు అనుమతులు ఉంటాయని అన్నారు. అంతకంటే ఎక్కువగా కార్మికులను నియమించవద్దని, దీనివల్ల అక్కడ పనిచేస్తున్న కార్మికులకు తక్కువ మాస్టర్లు వస్తాయి కాబట్టి సింగరేణి యాజమాన్యం ఇట్టి విషయంపై పరిశీలన చేసి వెంటనే నియామకాలను నిలుపుదల చేయాలని, అదే విధంగా ఎవరైనా కార్మికుడు చనిపోయిన లేదా ఆరోగ్యరీత్యా డ్యూటీ చేయలేకపోయినా వారి కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించాలని ఈ సందర్భంగా యాజ మాన్యాన్ని కోరారు. అంతే కానీ ఎక్కువగా నియమించి కార్మికులకు అన్యా యం చేయకూడదని ఈ సందర్భంగా యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

## రైతులకు ఉచితంగా ప్రొద్దు తిరుగుడు విత్తనాలు అందిస్తాం

**-వ్యవసాయ అధికారి బండి ప్రమోద్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రైతులకు ఉచితంగా ప్రొద్దు తిరుగుడు విత్తనాలు అందిస్తామని కమాన్పుర్ మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ అన్నారు.ప్రొద్దుతిరుగుడు విత్తనాలు వ్యవసాయ శాఖ వారు ఉచితంగా అందిస్తున్నారని, ప్రొద్దుతిరుగుడు సాగు చేయు రైతులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. నూతన పంట రకమైన ప్రొద్దుతిరుగుడు విత్తనాలు -కేంద్ర నూనె గింజల మిషన్ పథకంలో భాగంగా నూతన హైబ్రిడ్ రకం, టిల్వాన్ టెక్ సన్వ్ ఒక రకం, తిల్వాన్ టెక్ సన్ హెచ్- 1(ఈ రకము అధిక దిగుబడి , అధిక నూనెను కలిగి ఉంటుందని, వానాకాలం -యాసంగి రెండు కాలాలకు సాగు అనుకూలము మరియు బూజు తెగులును తట్టుకుంటు%శీ%దన్నారు. ప్రొద్దుతిరుగుడు పంట సాగుకు ఎకరానికి 2 కిలోల విత్తనం సరిపోతుందని అన్నారు. ప్రొద్దుతిరుగుడు ఏక పంటగా లేదా ఆయిల్ పామ్ -ప్రొద్దుతిరుగుడు 1:2, కందిప్రొద్దుతిరుగుడు 1:2 నిష్పత్తిలో ఖరీఫ్ లో సాగు చేయవచ్చునని తెలిపారు.

# అధికారుల నిర్లక్ష్యం.. కాంట్రాక్టు ఉద్యోగి కి విద్యుత్ షాక్.

**- రైతుల కరెంటు కష్టాలు పట్టించుకోని విద్యుత్ అధికారులు. - ఇన్సులేటర్ సరిచేస్తుండగా కాంట్రాక్టు ఉద్యోగికి షాక్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

రైతులు పలుమార్లు మొరపెట్టుకున్న విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంతో ఇన్సులేటర్ సరి చేయకపోవడంతో కాంట్రాక్టు కరెంటు ఉద్యోగి ఇన్సులేటర్ సరి చేస్తుండగా షాక్ కొట్టి ఆస్పత్రి పాలయ్యారు. వివరాల్లోకి వెళ్తే కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని హుస్సేన్ మియా వాగు సమీపంలో గల రైతుల వ్యవసాయ బావుల వద్ద గల ట్రాన్స్ఫార్మర్ ఇన్సులేటర్ సరి చేస్తుండగా విద్యుత్ కాంట్రాక్టర్ ఉద్యోగి గరిగంటి కుమార్ కు కరెంట్ షాక్ తగిలింది. వెంటనే రైతులు ప్రథమ చికిత్స కోసం కుమార్ ను శ్రీరాంపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తరలించారు.వర్షాకాలం పంటలకు సాగునీరు అవసరమున్న కారణంగా సంబంధిత విద్యుత్ అధికారులు కాంట్రాక్టర్ లేబర్



గ రిగంటి కుమార్ ను సోమవారం ఇన్సులేటర్ సరిచేయమని పంపించారు. 11 కెవి విద్యుత్ కు ఉన్న ట్రాన్స్ఫార్మర్ పైకి ఎక్కి విద్యుత్ ఇన్సులేటర్ సరి చేస్తుండగా కుమార్ విద్యుత్ షాక్ కు గురై కింద పడిపోయారు. కరెంటు షాక్ తో కాళ్లకు చేతులకు తీవ్ర గాయాలు కాగా కాల్వ శ్రీరాంపూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ కు తరలించారు. ఇన్సులేటర్ సరి చేసేందుకు 11 కెవి విద్యుత్ వైర్లకు కరెంటు రాకుండా ఎల్ సి తీసుకోవలసిన అవసరమున్న సంబంధిత విద్యుత్ శాఖ ఉద్యోగులు నిర్లక్ష్యం చేయడం వల్ల గరిగంటి కుమార్ విద్యుత్ షాక్ కు గురైనట్లు రైతులు తెలుపుతున్నారు. గరిగంటి కుమార్ ప్రాణాలతో బయటపడడంతో బాధితుని కుటుంబీకులు ఊపిరి పీల్చుకున్నారు.

**రెండు నెలలుగా కరెంటు ఉద్యోగులకు చెప్పుతున్నాం.**

వరి పంట సాగు చేసే పొలాలకు సాగునీరు అందించే ట్రాన్స్ఫార్మర్ కు విద్యుత్ అందించే వైర్ల నుంచి ఇన్సులేటర్ పగిలిందని సంబంధిత విద్యుత్ అధికారులకు రెండు నెలల నుంచి చెప్పుతున్న పట్టించుకోవడం లేదని రైతులు పేర్కొంటున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే కుమార్ కు విద్యుత్తు షాపు తగిలి గాయాల పాలైనట్లు రైతులు ఆరోపిస్తున్నారు.

## అభివృద్ధి పేరిట నిరుపేదలకు మొండిచేయి

**సూర్య సిరిసిల్ల టౌన్**



అభివృద్ధి పేరిట నిరుపేదల భూములను లాక్కొని వారికి పరిహారం చెల్లించకుండా,మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ తన అనుచరుల పేర్లు చేర్చి పరిహారం పొందిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ ప్రభుత్వాన్ని కోరారు. సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జలగం ప్రవీణ్ మాట్లాడుతూ... పోరాడి సాధించుకున్న సిరిసిల్ల జిల్లాలో పలు విద్యాసంస్థలు నెలకొల్పగా జిల్లెల్ల శివారులో వ్యవసాయ కళాశాల ఏర్పాటు కోసం నిరుపేదల నుండి 50 ఎకరాల భూమిని లాక్కొని వారికి ఎలాంటి పరిహారం చెల్లించకుండా కేటీఆర్ తన అనుచరుల పేర్లను ఎక్కించి వారికి మాత్రమే పరిహారం ఇప్పించాడని ఆరోపించారు.అధికారులు విచారణ చేపట్టి అర్హులైన నిరుపేదలకు న్యాయం చేయాలని,ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జలగం ప్రవీణ్ డిమాండ్ చేశారు.మరోవైపు జిల్లెల్ల కొత్త చెరువు అన్యక్రాంతానికి గురైందని దీనిపై విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని కోరారు.ఈ విలేకరుల సమావేశంలో ఎంపిటిసి బైరినేని రాము, కౌన్సిలర్ రెడ్యానాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరెళ్ల శ్రీకాంత్,గుండ్లపల్లి గౌతం తదితరులు పాల్గొన్నారు

## ఇల్లంతకుంట ఎస్సై గా కదిరే శ్రీకాంత్ గౌడ్.

**సూర్య. ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట ఎస్సై గా కదిరే శ్రీకాంత్ గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై లింగంపల్లి రాజు గౌడ్ సిద్ధిపేట జిల్లా కొమురవెల్లి కి బదిలీ కాగా, కామారెడ్డి జిల్లా మద్నూర్ నుండీ ఇక్కడికి బదిలీ పై వచ్చారు. ఏ ఎస్సై, హెడ్ కానిస్టేబుల్స్, పోలీసులు స్వాగతం పలికారు.

## నేడు ఇల్లంతకుంట రైతువేదిక లో రైతుబంధు పై సమీక్ష.

**సూర్య. ఇల్లంతకుంట..**

నేడు మంగళవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని రైతు వేదిక లో ప్యాక్స్ ఆధ్వర్యంలో రైతుబంధు పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించ తలపెట్టినట్లు, చైర్మన్ రోండ్ల తిరుపతి రెడ్డి అధ్యక్షతన జరుగనున్నట్లు సి ఇ ఓ చిట్టీ రవీందర్ రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు.మండల వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా సహాకర అధికారి బుద్ధ నాయుడు హాజరువుతున్నారు. రైతులందరూ విధిగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ప్రభుత్వ వైద్యునికి, ఫార్మసిస్ట్ కు మెమోలు జారీ

**సూర్య ముత్తారం**

ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ వైద్యుడు అమరేంద్రరావుకు, ఫార్మసిస్ట్ జగదీష్ కు మెమోలు జారీ చేసినట్లు పెద్దపల్లి జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ సోమవారం తెలిపారు. మండలంలోని మచ్చుపేట, ఖమ్మంపల్లి పల్లె దావఖణలో పనిచేస్తున్న ఎం ఎల్ హెచ్ పి లు దీప్తి, లావణ్యలు ఇక్కడ పని చేయకుండా ముత్తారం ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహించడంతో ఆయా గ్రామాల రోగులు ఇబ్బంది పడుతున్నారని స్థానికులు డిఎంహెచ్వో దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న డిఎంహెచ్వో మా శాఖకు ఎలాంటి సమాచారం లేకుండా ఆ ఇద్దరినీ ముత్తారం ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేయించిన వైద్యుడు అమరేంద్రరావుకు, ఆసుపత్రిలో అందుబాటులో లేని ఫార్మాసిస్ జగదీష్ కు మెమోలు జారీ చేయనున్నట్లు తెలిపారు.

## ఎస్ జి టి లకు న్యాయం జరగని యేడల ఉద్యమమే.

**సూర్య. ఇల్లంతకుంట.**



ఎస్ జి టి లకు ప్రతిసారి అన్యాయమే జరుగుతుందని, ఈ సారి న్యాయం చేయకపోతే ఉద్యమమేనని ఉపాధ్యాయులు హెచ్చరించారు. ప్రతిసారి బలి కావడం జరుగుతుందని.అందులో బాగాంగానే మరో సారి ఆదివారం రోజు చేపట్టిన ఉపాధ్యాయుల బదిలీలలో హేతుబద్ధీకరణ పేరుతో పలు పాఠశాలలోని కాళీలను చూపించకుండా బ్లాక్ చేశారని ముందు ప్రకటించిన కాళీలకు వెబ్ ఆప్షన్ ఇచ్చే సమయంలో చూపించిన ఖాళీలలో చాలా తేడా ఉందని ప్రతి విషయంలోను ఎస్ జి టి లకు చాలా అన్యాయం జరుగుతుందని అన్నారు.పదమూడున్నర ఏండ్ల తర్వాత తొలిసారి బదిలీ అవుతున్న అనే సంతోషం క్షణం కూడా ఉంచకుండ ఎస్ జి టి లకను మానసిక వేదనకు గురి చేస్తున్నారు.హేతుబద్ధికరణ సాకుతో ఎస్ జి టి లను రిలీవ్ చేయడం లేదుని,ఖాళీ స్థానాల్లో తాత్కాలిక విద్య వాలెంటర్స్ నియమించి బదిలీ అయిన ఎస్ జి టి ఉపాధ్యాయలను వెంటనే రిలీవ్ చేయాలని కోరారు. ప్రభుత్వం తీసుకున్న ఈ విధానానికి నిరసనగా సోమవారం పెద్దలింగాపూర్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు.వీరిలో రాంలింగారెడ్డి, ఎస్ జి టి ఉపాధ్యాయులు, వున్నారు.

## మహిళా ప్రయానికులకు ఆర్టీసీ బహుమతులు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



సిరిసిల్ల ఆర్టిసి బస్ డిపోకు చెందిన డీలక్స్ బస్సులలో ప్రయాణించే మహిళా ప్రయాణికులను డ్రా ద్వారా ఎంపిక చేసి వెయ్యి రూపాయల విలువైన బహుమతులు ఇవ్వనున్నట్లు సిరిసిల్ల డిపో మేనేజర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ సిరిసిల్ల నుండి కరీంనగర్,వరంగల్ పట్టణాలకు 12 డీలక్స్ బస్సులు నడుస్తున్నాయని వెల్లడించారు. ఈ బస్సులలో ప్రయాణించే మహిళలు తమ పేరు,ఫోన్ నంబర్ రాసి బస్సులో ఉన్న బాక్సులో వేసినట్లయితే ప్రతి 15 రోజులకు ఒకసారి డ్రా తీస్తామని ఆయన తెలిపారు. డ్రాలో గెలుపొందిన ముగ్గురు మహిళలకు వెయ్యి రూపాయల విలువ చేసే బహుమతులు అందజేస్తామని సిరిసిల్ల బస్ డిపో మేనేజర్ తన ప్రకటనలో తెలిపారు. మహిళలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## కట్ట మైసమ్మ గోల్డెన్ టెంపుల్ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల కట్ట మైసమ్మ గోల్డెన్ టెంపుల్ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేదమూర్తులైన బ్రాహ్మణ సమక్షంలో వేడుకలు వైభవోపేతంగా నిర్వహించారు.సిరిసిల్ల బివై నగర్ కట్ట మైసమ్మ గోల్డెన్ టెంపుల్ రెండో వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి.సోమవారం ఉదయం నుంచి ఆలయంలో వేదమూర్తులైన బ్రాహ్మణోత్తముల సమక్షంలో జలాభిషేకాలు, పంచామృత అభిషేకాలు జరిపారు.అనంతరం యజ్ఞంతో పాటు కుంకుమ పూజలు నిర్వహించారు.వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఎంతో మహిమ కలిగిన కట్ట మైసమ్మ తల్లి దేవాలయంలో నూతనంగా సంతాన నాగదేవత గుడి నిర్మాణానికి పూనుకోగా స్థానికులు అభ్యంతరం తెలపడంతో నిలిచిపోయింది. ఇదే దేవాలయంలో ఉన్న వేప చెట్టు కొట్టివేయగా దాని క్రింది భాగంలో ఐదు పడగలతో నాగదేవత ఆకృతి,మరొకటి మూడు పడగల ఆకృతిలో నాగదేవత వెలిసింది.దీంతో భక్తులు తరలివచ్చి తిలకిస్తున్నారు.

## గంజాయి సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలం లోని శ్రీరాములపల్లి గ్రామంలో సోమవారం జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్ గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ గ్రామాలలో యువత గంజాయి వాడకం వాటి దుష్ప్రభావాల గురించి, సైబర్ నేరాల గురించి యువతకు అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## సంగోజీపేట చెరువు మత్తడి వద్ద వల ఏర్పాటు

**సూర్య చిగురుమామిడి....**



మండలం లోని ఇందుర్తి – గాగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని సంగోజిపేట చెరువు కు భారీగా వరద వస్తే చేపలు బయటికి వెళ్లకుండా మండల పరిషత్ నిధుల నుండి రెండు లక్షల రూపాయలు మంజూరు చేసి మత్తడి వద్ద వల ఏర్పాటు చేయడానికి సోమవారం ఎంపీటీసీ చంద్రకళ రాంపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి చంద్రకళ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వరదల వల్ల చెరువులోని చేపలు మత్తడి దూకిపోయే అవకాశం ఉన్నందున నష్టాలు వాటిల్లుతున్నట్లు మత్తడి వద్ద చేపలు బయటికి వెళ్లకుండా వల ఏర్పాటు చేయాలని ముదిరాజ్ కులస్తుల విజ్ఞప్తి మేరకు నిధులు కేటాయించి వల నిర్మిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ లు సన్నీల వెంకటేశం, గునుకుల అమూల్య మధుసూదన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచులు అన్నాడి మల్లారెడ్డి, కూన పోచయ్య, మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు గట్టు శ్రీనివాస్,కార్యదర్శి కునముత్తయ్య, బిజెపి మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్, బొమ్మ గోని మధుసూదన్, బిజెపి సీనియర్ నాయకులు అచ్చ రవీందర్, కంది శంకర్, మత్స్య సహకార సంగం డైరెక్టర్లు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తంను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, హుజురాబాద్**

రైతుల ప్రయోజనాల కోసం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని హుజురాబాద్ మండల వ్యవసాయ అధికారి సిహెచ్ సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈనెల రెండవ తేదీ మంగళవారం కేసీ క్యాంపులోని రైతు వేదికలో సమగ్ర వ్యవసాయ విధానం, దమ్ముచేయకుండా నేరుగా విత్తి వరి సాగు విధానాలపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన చిన్న లింగాపూర్ ఎంపిటిసి బైర్నేని రాము

**సూర్య తంగళ్లపల్లి**



రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలో ఉన్న సమస్యలను కలెక్టర్ కు వివరించిన ఎంపీటీసీ రాము.ఎంపిటిసి తెలిపిన సమస్యలను పరిష్కరిస్తానని పేర్కొన్న జిల్లా కలెక్టర్.

## తండ్రి మందలించినందుకు పురుగుల మందు తాగి కొడుకు ఆత్మహత్య

**సూర్య శంకరపట్నం**



తండ్రి ప్రవర్తన మార్చుకోమన్నందుకు భరించలక పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శంకరపట్నం మండలంలోని కరీంపేట్ గ్రామం లో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... కరీంపేట్ గ్రామానికి చెందిన గుర్రం నాగరాజు చిన్న కొడుకు గుర్రం సాయి రాం (21) కులం గౌడ ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి సాయిరాం పడిపోయాడు.గమనించిన కుటుంబ సభ్యులు చూసేసరికి మృతి చెంది ఉన్నట్లు కుటుంబ సభ్యు లు తెలిపారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ పాకాల లక్ష్మణ్ రెడ్డి తెలిపారు.

## తెలంగాణ మోడల్ స్కూల్ ఘన్ముకుల గెస్ట్ ఫ్యాకల్టీ నియామకం

**సూర్య, వీణవంక:**

వీణవంక మండలంలో ఘన్ముకుల తెలంగాణ మోడల్ స్కూల్ లో ఖాళీగా ఉన్న కామర్స్ ఉపాధ్యాయ పోస్టు భర్తీ చేయబడుతున్నదని ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. సంబంధిత సబ్జెక్టుల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (ఎం.కామ్ ), బి.ఎడ్ అర్హత కలిగి ఉండాలని, ఆసక్తి కలిగిన అభ్యర్థులు 4 వ తేది గురువారం పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.